తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 221 | బుధవారం 01–01–2025 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in






# బువ్వకోసం బిడ్డల ఏడ్పులా?

- గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా?
- కేటీఆర్ ట్వీట్ వైరల్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

గురుకుల పాఠశాలలో విద్యార్థినులు పడుతున్న భాదలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి స్పందించారు. పైడి రాకేష్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆర్మూర్ నియోజకవర్గంలోని ఓ గురుకుల విద్యార్థినులు తమకు సరిగా అన్నం కూడా పెట్టడం లేదని కన్నీరుమున్నీరు అయ్యారు. ఇందుకు సంబందించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన తెలంగాణ రాష్ట్రంలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా? అంటూ

మిగతా 2లో

# అధికారులు అలా చేస్తే కుదరదు..



- ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పనుల ఆలస్యంపై అధికారులకు మంత్రి వెంకటరెడ్డి మాస్ వార్నింగ్
- ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణవెల్లాంల ప్రాజెక్ట్‌లు తనకు తొలి ప్రాధాన్యం
- ఎస్ఎల్‌బీసీ,ఒక వరల్డ్ వండర్
- ఎస్ఎల్‌బీసీ పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుంది
- కేటీఆర్ పై షాకింగ్ కామెంట్స్ చేసిన మంత్రి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి

మిగతా 2లో

# నూతన సంవత్సర వేడుకలకు దూరంగా సిఎం,మంత్రులు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



నూతన సంవత్సర వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దూరంగా ఉండనున్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి నేపథ్యంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. మన్మోహన్ సింగ్ మృతికి వారం రోజులు సంతాప దినాలను రేవంత్ సర్కార్ ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన సంవత్సర సందర్భంగా పూల బొకేలు, శాలువాలు, స్వీట్ బాక్స్‌లు తీసుకురావద్దని పార్టీ శ్రేణులకు సీఎంఓ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.

# పెండింగ్ వేతనాలు చెల్లించి.. ఆర్పీల జీవితాల్లో వెలుగులు నింపండి!

- హరీష్ రావు ట్వీట్ వైరల్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పని చేస్తున్న 6,000 మంది ఆర్పీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీలకు పెండింగ్ జీతాలను చెల్లించి.. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా.. వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని

మిగతా 2లో

# రైతు భరోసాపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- రైతు భరోసాపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు:**



రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారురైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. ఈ రోజు ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్ లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.


# హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం

- అలా ఎలా కూల్చివేస్తారు ?
- ఖాజాగూడా చెరువులో హైడ్రా కూల్చివెతలపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



హైదరాబాద్‌లోని ఖజాగూడ చెరువు పరిసరాల్లో హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కూల్చివేతలకు సంబంధించి సరైన ఆధారాలు లేకుండా, ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) మరియు బఫర్ జోన్ పరిమితులను నిర్ధారించకుండా చర్యలు తీసుకోవడం పట్ల హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషనర్ వద్ద అన్ని అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ, వాటిని పరిగణలోకి తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపట్టారని ప్రశ్నించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హెచ్చరిస్తూ, ఇలాంటి చర్యలు పునరావృతం అయితే తనపై కఠిన చర్యలు తీసుకుంటామని హైకోర్టు స్పష్టం చేసింది. అదనంగా, ఆదివారుల్లో కూల్చివేతలు చేపట్టడంపై కూడా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ నాయకుల సూచనల మేరకు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే, చంచల్‌గూడ లేదా చర్లపల్లి జైళ్లకు పంపాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, హైకోర్టు హైడ్రా అధికారులను కూల్చివేతలను తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు తీసుకునే ముందు సంబంధిత నిబంధనలు మరియు చట్టాలను పాటించాలని సూచించింది.



# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..?

- ఆలోచింపజేస్తున్న ప్రభాస్ అవగాహన వీడియో

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ అవగాహన వీడియో ఇపుడు ఆలోచింపజేస్తుంది. మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ రెబల్ స్టార్ ప్రభాస్ ఇచ్చిన సందేశం ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

"లైఫ్ లో మనకి బోలెడన్నీ ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి.. కావలసినంత వినోదం ఉంది.. మనల్ని ప్రేమించే మనుషులు.. మన కోసం బ్రతికే

మిగతా 2లో

# పండుగ వేళా ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్టీసీ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతోన్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వెల్లడించింది. ప్రయాణికుల సౌకర్యార్థం 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వివరించింది. 557 బస్సు సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపింది. జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్నామని సంస్థ పేర్కొంది.

అందుకోసం హైదరాబాద్ మహానగరంలో అత్యంత రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేలా ఆర్టీసీ అధికారులను నియమించామని తెలిపింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికుల కోసం అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తున్నామని వివరించింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామంది.గత ఏడాది సంక్రాంతి సందర్భంగా 4,484 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం

మిగతా 2లో

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

మిగతా 2లో



# సీతక్కకు కాంట్రాక్టు టీచర్ల కృతజ్ఞతలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

గిరిజన సంక్షేమశాఖ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న మూడు వేల మంది కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లను రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేసింది. తమ సేవలను రెన్యువల్ చేయించడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి సీతక్కకు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు థాంక్స్ చెప్పారు. మంగళవారం ప్రజాభవనలో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న రెన్యూవల్ ఫైల్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల సంతకం పెట్టారు. పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని వారికి మంత్రి హామీ ఇచ్చారు.

# చిత్ర పరిశ్రమను వివాదాల్లోకి లాగొద్దు

## ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డీసీ) ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డీసీ) ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు.

హైదరాబాద్ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్ తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను

మిగతా 2లో



# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

- భయంతో జనం పరుగులు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:

హైదరాబాద్‌లోని కొండాపుర్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. కొండాపూర్‌లోని గేలక్సీ అపార్ట్‌మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. మహిళ బాల్కనీలో ఉండటంతో ప్రమాదం తప్పింది ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి భయభ్రాంతులకు గురై ఇంట్లో ఉన్నవారు కిందకు వచ్చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. . ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు.ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**బాలాపూర్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం**

హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిధిలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. బిస్మిల్లా కాలనీలోని ప్లాస్టిక్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. పక్కనున్న వారిని అక్కడ నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.

# కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల సంచలన వ్యాఖ్యలు..

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:



కేటీఆర్ నువ్వు..?బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. 2025 లోనైనా కేటీఆర్‌కు జ్ఞానోదయం కలగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కీలక వ్యాఖ్యలు చేశారు. 3డీ అనే పేరుతో కాంగ్రెస్ పాలనపై వ్యంగంగా ట్వీట్ చేసిన కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఓ రేంజ్‌లో ఫైరయ్యారు.
గడిచిన పదేళ్లలో కేసీఆర్, కేటీఆర్ చేసిన మోసం పనులు ప్రజలకు తెలియదా..? అని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క సంవత్సరం కాలంలో రాష్ట్రంలో ఎలాంటి మోసం జరగలేదని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఎంతో మంది ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణను మీరేం అభివృద్ధి చేశారని నిలదీశారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు కూడా నిర్వహించలేని దుస్థితిని మోసమే అంటారని కేటీఆర్ ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. చీకటి జీవోలతో రూ.7లక్షల కోట్ల అప్పు చేశారని.. ఢిల్లీకి వెళ్లి లిక్కర్ వ్యాపారం చేసిన వ్యవస్థ కల్వకుంట్ల కుటుంబానిది అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోకనీసం పది రోజులు కూడా సెలవు తీసుకొని నేత.. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని.. ఇది తమ ప్రభుత్వానికి దక్కిన ఘనత అని తన అభిప్రాయాన్ని వ్యక్తం అన్నారు. 3డీ అనేది బీఆర్ఎస్ కే వంద శాతం వర్తిసుందని.. కేటీఆర్ మతిస్థిమితం లేని ట్వీట్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.
2024వ సంవత్సంర తన జీవితంలో గొప్ప సంవత్సరమని.. ఈ ఏడాది తనకు రాజకీయంగా మంచి అవకాశమచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ ఏడాద భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనపై చూపించిన ప్రేమను మరవలేనని అన్నారు. ప్రజల కోసం.. అభివృద్ధి కోసం పని చేయడం పైనే తన దృష్టిని కేంద్రీకరించానని సామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# బైక్ లిఫ్ట్ ఇస్తున్నారా..? డబ్బులు కాజేస్తున్న కిలాడీ లేడీలు

- వాహనదారులను లిఫ్ట్ అడిగి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు మహిళలు
- వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన భాగ్య, సఫీల్‌గూడకు చెందిన వెన్నెల

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:



గత కొంతకాలంగా వాహనాలపై వెళ్తున్న వారిని లిఫ్ట్ అడిగి డబ్బులు డిమాండ్.
ఒంటరిగా మహిళలు కనపడితే చాలు.. అత్యాచారం చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇంకొందరైతే మహిళలను బలవంతంగా తీసుకెళ్లి అఘాయిత్యాలకు పాల్పడటం చూస్తున్నాం.. చూశాం. అయితే.. ఈ సంఘటన ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఈ ఘటనతో అమ్మాయిలు లిఫ్ట్ అడిగితే బైక్ ఎక్కించుకోవడానికి యువకులు భయపడిపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే..హైదరాబాద్ నగరంలో వాహనదారులను లిఫ్ట్ అడిగి నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు ఇద్దరు కిలాడీ లేడీలు.. ఆ మహిళలను లాలాగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన భాగ్య, సఫీల్‌గూడకు చెందిన వెన్నెల బంధువులు. గత కొంతకాలంగా వీరు వాహనాలపై వెళ్తున్న వారిని లిఫ్ట్ అడిగి నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. సదరు వాహనదారుడు డబ్బులివ్వకపోతే తమపై లైంగికదాడికి యత్నించాడని కేసు పెడతామని బెదిరించి డబ్బులు లాక్కుంటున్నారు.
నవంబర్ 6న సాయంత్రం జెన్‌కోలో పని చేస్తున్న వ్యక్తి బైక్‌పై నాగారంలోని తన ఇంటికి వెళ్తున్నాడు. తార్నాక బస్టాండ్ వద్ద నిలుచుని ఉన్న భాగ్య అతడిని లిఫ్ట్ అడిగింది. లాలాపేటలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్ వద్దకు తీసుకెళ్లి డబ్బులు డిమాండ్ చేసింది. అతను డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించగా.. తనను బలవంతం చేసి ఇక్కడికి తీసుకొచ్చావని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించి ఫోన్‌పే ద్వారా రూ. 95 వేలు బదిలీ చేయించుకుంది. అనంతరం అతడితో పాటు కుషాయిగూడకు వెళ్లి ఏటీఎం ద్వారా రూ. 55 వేలు విత్‌డ్రా చేయించి లాక్కుంది. ఈ క్రమంలో.. యువకులు జర జాగ్రత్తగా వ్యవహరించాలి.

# అధికారులు అలా చేస్తే కుదరదు..

మొదటి పేజీ తరువాయి

చేయొచ్చని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని వివరించారు.ఎస్ఎల్‌బీసీ,బ్రాహ్మణవెల్లాంల ప్రాజెక్‌ట్‌లు తనకు తొలి ప్రాధాన్యమన్నారు.ఎస్ఎల్‌బీసీ, ఒక వరల్డ్ వండర్.. ఎస్ఎల్‌బీసీ, పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు. అధికారులు చాలా బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక వేసిన పంట వదిలేశారని.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ, ప్రాజెక్‌ట్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి, డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారన్నారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రి ఉన్నారని గుర్తుచేశారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ఆలస్యం అయితే. అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ, పూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి... నీళ్లు తీసుకోవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.
ఎస్ఎల్‌బీసీ, ప్రపంచంలోనే అతిపొడవైన నీటిపారుదల టన్నెల్ అని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి తాను 2005లో పాలన అనుమతి ఇప్పించానని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ, పనులు మొదలు పెట్టామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు వృథా చేశారని మండిపడ్డారు. మార్చిలో ఎస్ఎల్‌బీసీ పనులు మొదలవుతాయని తెలిపారు. 20నెలల్లో టన్నెల్ తవ్వకం పనులు పూర్తి అవుతాయిని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.



### కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి...నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ఫైట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈనీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.**

# చిత్ర పరిశ్రమను వివాదాల్లోకి లాగొద్దు

మొదటి పేజీ తరువాయి




వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం" అని దిల్ రాజు పేర్కొన్నారు.

**కేటీఆర్ ఏమన్నాడంటే ..?**

సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.

# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..?

మొదటి పేజీ తరువాయి



మనవాళ్ళు మనకి ఉన్నప్పుడు.. ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?.. ఈరోజు నుండి డ్రగ్స్ కి గుడ్ బై చెప్పండి.. మీకు తెలిసిన వారెవరైనా డ్రగ్స్ కి బానిసలైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు"అంటూ ప్రభాస్ తెలిపారు.
అయితే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ మహా కార్యంలో టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తమ సందేశాలను వీడియోల ద్వారా తెలుపుతున్నారు. .

# పెండింగ్ వేతనాలు చెల్లించి.. ఆర్పీల జీవితాల్లో వెలుగులు నింపండి!

మొదటి పేజీ తరువాయి



హరీష్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసి.. కొన్ని ఫొటోస్ జత చేశారు. 'ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6,000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం సిగ్గుచేటు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్‌రావు ట్వీట్ చేశారు.

# బువ్వకోసం బిడ్డల ఏడ్పులా?

మొదటి పేజీ తరువాయి



ఆవేదన వ్యక్తం చేశారు. అన్నపూర్ణ నా తెలంగాణలో.. బువ్వకోసం బిడ్డల ఏడ్పులా? అంటూ ప్రశ్నించారు.అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా?. కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా?. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపాం. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలికేకలా?. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు.. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా?. సిగ్గు సిగ్గు, ఇది పాలకుల పాపం.. విద్యార్థులకు శాపం, జాగో తెలంగాణ జాగో' అని కేటీఆర్ పేర్కొన్నారు.




# పండుగ వేళా ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్టీసీ

మొదటి పేజీ తరువాయి

చేసుకోగా.. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉందని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో 5,246 బస్సులను నడిపినట్లు పేర్కొంది. గత సంక్రాంతి పండగ సమయంలో అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని.. ఈ సారి 6,432 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించింది. 2025, జనవరి 9వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని సంస్థ స్పష్టం చేసింది.
అలాగే హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోందని వివరించింది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి తదితర ప్రాంతాలకు బస్సులు నడుస్తాయని పేర్కొంది. ఇక పండగ అయిపోయిన అనంతరం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.
అయితే సంక్రాంతి ఆపరేషన్స్.. తమకు ఎంతో కీలకమని టీజీఎస్ఆర్టీసీకి తెలిపింది. అందుకోసం పూర్తిగా సన్నద్ధం కావాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఇప్పటికే సూచించామని చెప్పింది. ఇక హైదరాబాద్‌లోని రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించింది.
మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని గుర్తు చేసింది. తమ ప్రయాణ సమయంలో విధిగా జీరో టికెట్లు తీసుకోవాలని మహిళలకు సూచించింది. ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దంటూ ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ హితవు పలికింది.
సంక్రాంతి పండగ వేళ.. సొంతూళ్లకు వెళ్లే వారు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించింది. ఇక ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in వెబ్ సైట్‌లో చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 04069440000, 04023450033 సంప్రదించాలని ప్రజలకు వివరించింది

# ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలనుకోవడం సమంజసం కాదు: విద్యా కమిషన్ ఛైర్మన్

- ఫీజు పెంచుకోవాలనుకోవడం సమంజసం కాదు
- మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు
- ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:



ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలనుకోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు.
'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి' అని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు.
'మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు.స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి లేక రాస్తాము. స్కూల్లను కేటగిరీలుగా విభజిస్తాం. ఒక వారంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాము' అని విద్యా కమిషన్ ఛైర్మన్ తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# మెనూ ప్రకారం భోజనాలు అందించాలి



**భువనగిరి,తెలంగాణ ముచ్చట్లు:**

మెనూ ప్రకారం, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి మండల కేంద్రం లోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన వంట చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన వంట చేసిన ఏజెన్సీ సభ్యురాలు కవితను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ప్రతి రోజూ ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ సభ్యురాలను కోరారు. మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీకి నిధులు త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలో చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే భవిష్యత్ బాగుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జి. పి. ఏలో 10/10 సాధిస్తే ఎమ్మెల్యే తో విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం చేస్తూ, వారి సమక్షంలో సైకిళ్ళు బహుమతిగా అందజేసినట్లు తెలిపారు. పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు.మంచిగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని, దాని వలన విద్యార్థులు చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఫుడ్ కమిటీ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేగంగా క్షయ వ్యాప్తి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి పాలమూరు పరిధి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో క్షయ (టీబీ) కేసుల నిర్ధారణకు నిక్షయ్ శివిర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలవుతోంది. డిసెంబర్ 11వ తేదీ నుంచి ప్రత్యేక వాహనాల్లో వైద్య సిబ్బంది గ్రామాలు, పట్టణాల్లోని వివిధ ప్రాంతాలకు వెళ్తూ క్షేత్రస్థాయిలోనే క్షయ అనుమానితులకు వ్యాధి నిర్ధారణకు పరీక్షలు చేస్తున్నారు. 20 రోజుల వ్యవధిలోనే చాలా క్షయ కేసులు వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది.

**జిల్లాల వారీగా పరిస్థితిదీ..**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 2,220 మంది క్షయ రోగులను గుర్తించారు. వారికి ప్రభుత్వమే ఉచితంగా మందులు అందిస్తోంది. బాధితులు పోషకాహారం తీసుకునేందుకు గతంలో ప్రతి నెలా రూ.500 చొప్పున ఆరు నెలలకు రూ.3వేల వరకు డబ్బులు ప్రభుత్వం ఇచ్చేది. ఇప్పుడు నెలకు రూ.1,000 చొప్పున ఇస్తోంది. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా 20 రోజులుగా 2,543 మందికి పరీక్షలు చేయగా 19 మందిలో క్షయ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. గండీడ్ మండలం వెన్నాచేడ్‌లో ఆరుగురిని గుర్తించారు. వనపర్తి జిల్లాలో 7,509 మందికి పరీక్షలు చేశారు. 56 మందికి క్షయ ఉన్నట్లు నిర్ధారించారు. మరో 37 మందిని అనుమానితులుగా గుర్తించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 20,259 మందికి పరీక్షలు చేశారు. కొల్లాపూర్ ప్రాంతంలో 9, నాగర్‌కర్నూల్ ప్రాంతంలో ఐదుగురు, మరోచోట ఒకరి చొప్పున 15 మందికి క్షయ ఉన్నట్లు నిర్ధారించారు.

**లోపించిన అవగాహన**

ప్రజలకు సరైన అవగాహన లేకనే క్షయ వ్యాపిస్తోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో క్షయ బాధితులు ఉన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వారితో మిగతా వారికి వచ్చే ప్రమాదం ఉంటుంది. బాధితులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు గాలి ద్వారా ఇతరులకు క్షయ వ్యాపిస్తుంది. వ్యాధి వచ్చిన వారు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు కచ్చితంగా మందులు వాడాలి. 15, 20 రోజులు ఔషధాలు వాడాక వ్యాధి తగ్గిందని తర్వాత నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.

**పరీక్షలు చేయించుకోవాలి**

క్షయ నిర్ధారణకు క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నాం. అనుమానిత లక్షణాలు ఉన్నవారంతా పరీక్షలు చేయించుకోవాలి. ప్రాథమిక దశలోనే నిర్ధారణైతే మందులు వాడి తగ్గించుకోవచ్చు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించి ఏ రోజు పరీక్షలు చేస్తారో తెలుసుకోవాలి.



# అయ్యా.. నిధులున్నా.. పనులు సున్నా

**హాలియా ,తెలంగాణ ముచ్చట్లు:**

అయ్యా, మంత్రిగారు.. ఎమ్మెల్యేగారు.. నేను నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రం హాలియా పట్టణంలో ప్రవహిస్తున్న ఎడమకాలువపై పోలీస్ స్టేషన్ వద్ద విస్తరణకు నోచుకోని వంతెనను. ఆరు దశాబ్దాలుగా వేలాది వాహనాల రాకపోకలకు ఉపయోగపడుతున్నాను. ఎడమకాలువ నిర్మాణ సమయంలో నిర్మితమైన నేను ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాను. ఒక పక్క ఇరుకుతో వాహనాల రద్దీ, మరోపక్క ఎడమ కాలువలో ఉద్ధృతమైన నీటి ప్రవాహం ప్రమాదానికి ప్రధాన సమస్య. గతంలో ఎన్నికల సమయంలో హాలియా ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభల సమయంలో ప్రజలు పడ్డ ఇబ్బందులు మీకు తెలిసిన విషయమే. మీరు ఈ వంతెన గుండా ప్రయాణం సాగిస్తున్న సమయంలో పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంత కష్టంగా ప్రయాణం సాగిస్తున్నారో... చూసి ఉంటారు. నియోజకవర్గానికి ప్రధాన వ్యాపార కేంద్రంగా సుమారు వందల గ్రామాల రైతులు, కూలీలు, వర్తకులు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.గత మూడేళ్ల క్రితం కోదాడ జడ్చర్ల 167 జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. విస్తరణలో భాగంగా నన్ను విస్తరించాల్సి ఉండి కూడా విస్మరించారు. రూ.156 లక్షలు నిధులు కూడా కేటాయించినట్లు అధికారులు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణతో వాహనాల రాకపోకలు అధికం కావడంతో ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నానే. రెండు రాష్ట్రాల వారధిగా నా గుండా కర్నూలు, శ్రీశైలం, హైదరాబాద్‌కు వందలాది వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. నేను (వంతెన) ఇరుకు కావడం, శిథిలావస్థలో ఉండటంతో పాటు ఇరు పక్కల జలప్రవాహం ఉద్ధృతి అధికంగా ఉండటం.. వాహనాల రద్దీతో పాటు, నిత్యం వందలాది విద్యార్థుల రాకపోకలతో ప్రమాదం జరుగుతుందేమోనని భయంతో ఉన్నాను. అయినప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు.

మీరు ప్రజల మన్ననలు పొంది ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలో ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నా సమస్య పరిష్కరించి ప్రజలకు ఆనందం కలిగిస్తారని ఆశాభావం. భారీ ప్రమాదం జరిగిన తర్వాత.. అయ్యో అనుకోకుండా.. విస్తరణ పనులు చేయడానికి అధికారులకు, గుత్తేదారుడికి ఆదేశాలు ఇవ్వగలరని మనవి.




# కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వండి

**నల్గొండ ,తెలంగాణ ముచ్చట్లు:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న జాల మహేందర్ ఆబ్కారీశాఖలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తనకు అన్యాయం చేస్తున్నాడని, కారుణ్య మరణానికి తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎస్సై భార్య జ్యోతి సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇద్దరు పిల్లలతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని జిల్లా పోలీస్ కార్యాలయానికి తీసుకెళ్లారు.ఇదే సమయంలో ఆబ్కారీ కానిస్టేబుల్ వసంత ఇద్దరు పిల్లలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎస్సై మహేందర్ తనను వివాహం చేసుకున్నాడని, ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత మరో మహిళతో పెళ్లి అయినట్లు తెలిసిందన్నారు. ఈ విషయంలో ఎస్సైని గతంలో సస్పెండ్ కూడా చేశారని వివరించారు. కావాలనే జ్యోతి ఇబ్బందులు పెడుతుందని.. ఇలా అయితే తమ కుటుంబ సభ్యులమంతా కలిసి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. దీనిపై ఎస్పీ శరత్ చంద్ర పవార్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ఈ విషయంలో ఎస్సైపై గతంలో శాఖాపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. బాధితురాలు కోరితే 498 చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# యూనియన్ బ్యాంకులో చోరీకి యత్నం

**అమరచింత,తెలంగాణ ముచ్చట్లు:**

అమరచింతలోని యూనియన్ బ్యాంకులో చోరీకి యత్నం జరిగింది. ఈ సంఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు.. అమరచింత ఎస్సై బి.సురేశ్‌తో కలిసి చేసిన విచారణ వివరాలను ఆత్మకూరు సీఐ శివకుమార్ వెల్లడించారు. ఆ వివరాలు.. శుక్రవారం సాయంత్రం విధుల సమయం ముగిసిన అనంతరం తాళం వేసి బ్యాంకు మేనేజరు శివశంకర్‌తో పాటు, సిబ్బంది ఇళ్లకు వెళ్లిపోయారు. శని, ఆదివారం సెలవు కావడంతో సోమవారం ఉదయం 10 గంటలకు మేనేజరు వచ్చి తన ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాల దృశ్యాలు ఎల్ఈడీ టీవీలో కనిపించకపోవడం, తీగలు తెగిపడి ఉండటాన్ని గమనించి పోలీసులకు, బ్యాంకు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. భవనం వెనుక ఉన్న ప్రహరీని దూకి దుండగులు బ్యాంకులోకి వచ్చారు. కిటికీ ఇనుప జాలి గ్రిల్‌ను తొలగించి లోపలికి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూం తలుపులు పగులగొట్టేందుకు యత్నం చేసి విఫలమయ్యారు. బ్యాంకు లోపలకు వచ్చిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని వారు వాటిని ధ్వంసం చేసి, తీగలు తొలగించారు. దృశ్యాలు నిక్షిప్తమైన చిప్ తీసుకుని, యథావిధిగా కిటికీ ఇనుప జాలి గ్రిల్ పెట్టి వెళ్లారు. క్లూస్ టీంతో వేలిముద్రలు సేకరించామని సీఐ తెలిపారు. డాగ్ స్క్వాడ్‌తో పరిసరాలను తనిఖీ చేయించామన్నారు. జీఎస్ నగర్ వరకు వెళ్లి వచ్చాయన్నారు. బ్యాంకులో ఎలాంటి నగదు, బంగారు చోరీ కాలేదని సీఐ వివరించారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకులో ఎలాంటి చోరీ జరగలేదని, ఖాతాదారులు ఆందోళన చెందవద్దని మేనేజర్ శివశంకర్ సూచించారు.



# సర్వేపై సమీక్ష నిర్వహించాలి : కలెక్టర్

**సూర్యాపేట ,తెలంగాణ ముచ్చట్లు:**

అర్హులను గుర్తించేందుకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపడుతున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు సర్వేపై వారానికి రెండు సార్లు సమీక్ష నిర్వహించాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి 70 దరఖాస్తులు వచ్చాయన్నారు.

ఫిబ్రవరి 2025 గురుకులాల్లో అయిదో తరగతి ప్రవేశ పరీక్షపై, ట్రైబల్, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో బ్యాక్‌లాక్ ప్రవేశాలకు జరిగే పరీక్షలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని డీఈవోకు సూచించారు.

పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. గుట్టపై భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరుస దారులు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ సమస్య లేకుండా ఎక్కువ మంది సిబ్బందిని, వ్యర్థ పదార్థాలు తరలించేందుకు ట్రాలీలు అందుబాటులో ఉంచాలన్నారు. గుట్టపైన, కింద సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాటు చేయాలని డీఎస్పీ రవికి సూచించారు. జాతరకు 70 ఎకరాల స్థలం గుర్తించినట్లు ఆర్డీవో వేణుమాధవ్ తెలిపారు. డీఆర్డీవో అప్పారావు, డీఎఫ్‌వో సతీష్ కుమార్, డీఎంహెచ్‌వో కోటాచలం పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్: ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన ఆరు కేటగిరీల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఈసీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.



# బాలల పోషణకు యాప్ సోపాలుండవ్!

**కొత్తగూడెం ,తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి జిల్లా బాలలను రక్తహీనత సమస్య వేధిస్తోంది. అంగన్‌వాడీ స్థాయిలో సరైన పోషకాహారం అందించగలిగితే సమస్య తగ్గుతుంది. చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలుచేసున్నాయి. అటు పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తూనే, ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్‌వాడీ ఉపాధ్యాయినులు, ఆయాలు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. వారి విధులను పర్యవేక్షించేందుకు, బాలల ఎదుగుదలలోని లోపాలను గుర్తించి సవరించేందుకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చినదే.. 'న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం' (ఎన్‌హెచ్‌టీఎస్) యాప్. 'సమీకృత శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీఎస్)' వారు పర్యవేక్షణ బాధ్యతలు చూస్తారు. పోషణ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. ఉమ్మడి జిల్లాలో కలిపి మొత్తం 3,900 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో నమోదైన పిల్లల్లో ఆర్నెల్ల నుంచి ఆరేళ్లలోపువారు 1,16,998 మంది ఉన్నారు. వీరిలో పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న వారి (46 ఏళ్లు) సంఖ్య 43,394. ఆయా చిన్నారుల్లో వయసుకు తగిన బరువు లేనివారు, సరైన ఎదుగుదల నమోదవని వారు సుమారు 8 వేల మంది ఉంటారని అంచనా. తక్కువ బరువు గల చిన్నారులను అధికారులు ఇప్పటికే గుర్తించారు. పోషక, అతి తీవ్రపోషక లోపం, బరువు తక్కువ గల కేటగిరీల వారీగా వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. 'ఎన్‌హెచ్‌టీఎస్'కు అనుబంధంగా ప్రత్యేక ఆహార కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. స్థానిక వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్నారులకు శారీరక, మానసికోల్లాసాన్ని కలిగించేలా పూర్వ ప్రాథమిక విద్యా బోధన కొనసాగిస్తున్నారు. ఆటలు ఆడిస్తూ, పాటలు నేర్పిస్తున్నారు. ఇదే సమయంలో గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా, రక్తహీనత నివారణకు 'ఆరోగ్యలక్ష్మి' పథకాన్ని అమలు చేస్తున్నారు. అంగన్‌వాడీల సిబ్బంది విధులను యాప్ ఆధారంగా సులభంగా పర్యవేక్షిస్తున్నారు.



# సాగులో వృద్ధి.. రైతుల అభివృద్ధి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

కాలం కలిసి వస్తే రైతుల పంట పండుతుంది. వర్షాలతో పాటు అన్ని విధాలుగా వాతావరణం అనుకూలిస్తే మంచి దిగుబడులు వస్తాయి. 2024లో మంచి పంటలు పండి సాగులో వృద్ధి చెంది కర్షకులు అభివృద్ధి చెందారు. జిల్లాలో ఎక్కువ శాతం రైతులు వ్యవసాయాన్నే నమ్ముకొని జీవనం సాగిస్తుంటారు. ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు వివిధ రకాల పంటలు, కూరగాయలను సాగు చేస్తూ ఎంతో మంది కడుపు నింపుతున్నారు. అలాగే వారు కూడా అభివృద్ధి సాధిస్తున్నారు. 2024లో రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించింది. ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయిలో సన్నాల సాగు చేపట్టి ప్రభుత్వం నుంచి బోనస్ అందుకున్నారు. ఇక కూరగాయలు కూడా పండిస్తూ ముందుకు సాగారు. మెదక్, చేగుంట, పాపన్నపేట, రామాయంపేట, మాసాయిపేట, నార్సింగి, వెల్దుర్తి, టేక్మాల్, పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లాదుర్గం, నర్సాపూర్, శివ్వంపేట, చిన్నశంకరంపేట, కొల్చారం, నిజాంపేట, కౌడిపల్లి తదితర మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు పండించి శభాష్ అనిపించారు.



## సోషల్ టాలెంట్ టెస్ట్ లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సోమవారం చింతకాని మండలంలోని నామవరం హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం తరపున నిర్వహించినటు వంటి మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో శ్రీ గ్లోబల్ విద్యార్థినీ విద్యార్థులు అత్యున్నతమైన ప్రదర్శనను కనపరచడం జరిగింది. మండల స్థాయిలో మొదటి బహుమతిని మహమ్మద్ షోహెల్ 52/60 మరియు మూడవ స్థానాన్ని సిహెచ్ వైష్ణవి 49/60 సాధించడం జరిగింది. వీరిద్దరిని మండల మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు మరియు చింతకాని మండల సోషల్ టీచర్స్ ఫోరం సభ్యులు అభినందించడం జరిగింది. అదేవిధంగా శ్రీ గ్లోబల్ హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ అయినటు వంటి ఇనుకుల్ల దివాకర్ రెడ్డి మరియు వాహిని మేడం ,పాఠశాల ప్రిన్సిపల్ అయినటువంటి తన్నీరు రామారావు ,వైస్ ప్రిన్సిపాల్ అయినటు వంటి సి.హెచ్ తిరుపతి రావుమరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ ఘనతను సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడం జరిగినది.



## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్ ను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై గా భాధ్యతలు నిర్వహిస్తూ.. ఉద్యోగ విరమణ పొందిన ఏస్ కే. గౌస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**



నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారంతో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం లో భాగం గా ఖమ్మం రూరల్ మండలం నందు గల దరిపల్లి అనంతరాములు కళాశాలలో, కొణిజర్ల మండలంలో మరియు బొనకల్లు మండలాల్లో మొక్కలు నాటించడం జరిగింది. ఇందుకు సహకరిచినందుకు ధరిపల్లి అంతరాములు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కిరణ్ కి నెహ్రు యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

## కొత్త ఉత్సాహం కొనసాగాలి

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ఏడుపాయల వన దుర్గమ్మకు పంచామృతాలతో అభిషేకాలు

**పాపన్నపేట తెలంగాణ ముచ్చట్లు:**



పాపన్నపేట మండల కేంద్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ మాతకు మంగళవారం నాడు వేకువజామునే ఆలయ అర్చకులు అమ్మవారికి మంజీరా నది జలాలకు అభిషేకం చేసి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి సహస్ర నామ అర్చన, పూజలు నిర్వహించి మంగళహారతి ఇచ్చారు వివిధ ప్రాంతాలనుంచి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు







## స్మార్ట్ కిడ్జ్ లో వెల్లివిరిసిన న్యూ ఇయర్ సంబురం

- కేక్ కటింగ్ , నృత్యాలతో సందడే సందడి.
- న్యూ ఇయర్ అక్షరాలతో తీర్చిదిద్దిన రంగవల్లులు.

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం 2025 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పాఠశాల చిన్నారులు సంబురాలు జరిపారు. ఎన్నో ప్రత్యేకతలు ఉన్న 2025 సమాజంలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ఆనందోత్సవాలతో వేడుకలు జరిపారు. పాఠశాల ఆవరణ మంతా రంగురంగుల రంగవల్లులతో తీర్చిదిద్ది న్యూ ఇయర్ కు ఘన స్వాగతం పలికారు. బెలూన్లతో కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు.తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చిన్నారులు నృత్యాలతో మిఠాయిలు పంచుతూ సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని మ్యాథమెటికల్ లాజిక్ పరంగా 2025 ప్రత్యేకతను సంతరించుకుందని వివరించారు. నూతన సంవత్సరంలో సమాజమంతటా సంక్షేమ వెలుగులు వెల్లివిరియాలని విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## శ్రీ ఆదర్శలో నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2024 కు వీడ్కోలు చెబుతూ... 2025 కు స్వాగతం చెబుతూ విద్యార్థులు, ఉపాధ్యాయినీలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోళ్ళా రేణుక, రెడ్డిమళ్ళ వినీల, కోసూరి శైలజ, చెరుకుమల్ల కిరణ్, బంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షులు మాజీ ఎంపి నామ

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరం తెలంగాణ ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని నామ ఆకాంక్షించారు.




## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని గా బొక్కల వెంకటస్వామి మాదిగ

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**

హన్మకొండ జిల్లా అయినవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన బొక్కల వెంకటస్వామి మాదిగను హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఏకగ్రీవంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికకగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాధ్యతలు నాపై నమ్మకంతో అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ కు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన అమలు చేయాలి ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్లను 15% నుంచి 18% వరకు ప్రస్తుతం పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఆయన తెలిపారు.




## యస్.బి.ఐ.టి. లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించిన గుండాల కృష్ణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి సంవత్సరం మన జీవితంలో నూతన అనుభవాలను, ఆనందాలను తీసుకు వస్తుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత సంవత్సర అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని నూతన సంవత్సరాన్ని ప్రణాళికా బద్ధంగా దిద్దుకోవాలని వారు సూచించారు. 2024 తమకు న్యాక్ ఏప్లస్తో పాటు అటానమస్ హోదాను తెచ్చిపెట్టిందని వారు గుర్తు చేశారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలలో కృష్ణ కేక్ కట్ చేస్తూ కోలాహలంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను అధ్యాపకులకు, విద్యార్థులకు మరియు వారి తల్లి దండ్రులకు తెలియచేసారు. గడిచిన సంవత్సరంలో ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తిన సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఖమ్మం వాసులు వారి మానవత్వాన్ని చాటిన విధానాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి కొనియాడారు. ఖమ్మం వాసులతో పాటు యస్.బి.ఐ.టి. అధ్యాపకులు, విద్యార్థులు చేపట్టిన నిత్యవసర వస్తువుల పంపిణీ, అన్నదానం, పుస్తక వితరణ వంటి కార్యక్రమాలను గుర్తు చేసి ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రకృతి వైపరిత్యాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు, అధ్యాపకులు ముందుంటారని వారు ఈ సందర్భంగా తెలియజేసారు. సంవత్సరంలో మార్పు రావడమే కాక విద్యార్థులలోను మార్పు కనిపించేలా ప్రయత్నం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ పేర్కొన్నారు. గడచిన సంవత్సరంలో జరిగిన లోపాలను పునరావృతం కాకుండా వాటి అనుభవంతో మరింత పరిపక్వత కలిగి మసులుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు కళాశాల అధ్యాపక బృంధానికి గడిచిన సంవత్సరంలో అందించిన తోడ్పాటుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఓ.డిల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పార్కు ల పునరుద్ధరణ పనులు వేగంగా చేపట్టండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు:**

గ్రేటర్ వరంగల్ లోని పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన అధికారులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 27 పార్కు లలో దెబ్బతిన్న వివిధ అభివృద్ధి పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఉద్యానవన,ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయం తో వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చూడాలని పార్కులలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు గుర్తించి వాటికి వెంటనే మరమత్తులు చేయాలని,దెబ్బతిన్న లైటింగ్ ను తిరిగి ఏర్పాటు చేయాలని ఇందుకోసం అంచనాలు తయారు చేయాలని,పార్కుల్లో నీటి సరఫరా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని,పార్క్ లలో గ్యాప్ ప్లాంటేషన్ చేపట్టాలని కొత్తగా నిర్మించిన పార్కుల్లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చూస్తూ వాకర్స్ అసోసియేషన్స్ వారి సహకారం తో పార్కు లు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని,వివిధ రకాల కారణాలతో పార్క్ లలో పడిపోయిన,దెబ్బతిన్న గోడలు తదితర సివిల్ పనులను గుర్తించి వాటి పునరుద్ధరణకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు.సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ )కింద షాపింగ్ మాల్స్ ఇండస్ట్రీస్ వారి ఆర్థిక సహకారం తో పనులు పనులు పూర్తి చేసేలా చూడాలని,నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి) వారి ఆదేశం మేరకు కోట చెరువు ప్రాంతం లో గ్రీనరీ ఏర్పాటు చేయడానికి రెండు వరుసల్లో మొక్కలను నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్,లక్ష్మారెడ్డి తో పాటు ఈ ఈ మహేందర్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి,అశ్విని,అనూహ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక





# మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ల సర్వీసులు ఎంతో అమూల్యమైనవి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి భాయ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మంగళవారం ఐ డి ఓ సి లో గల సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి రివ్యూ సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి భాయ్ మాట్లాడుతూ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ల సర్వీసులు ఎంతో అమూల్యమైనవని ప్రతి విలేజ్ లో వారి సర్వీస్ విధిగా ప్రజలకు అందే విధంగా చూడాలని ప్రతి ఒక్క గర్భిణీ, చిన్న పిల్లల్ని ప్రతి ఒక్కరిని కూడా చూడాలని ఓపి ఎంటర్ చేయాలని వారికి సంబంధించిన రికార్డ్స్ కూడా మైంటైన్ చేయాలని అలాగే మెడిసిన్స్ ని వారికి సంబంధించిన రేకులలో మెయింటెన్ చేస్తూ మ్యాను ఫ్యాక్చరింగ్ డేట్ అండ్ ఎక్స్పైరీ డేట్ తప్పనిసరి గుర్తించి స్లిప్పులు అరేంజ్ చేసి ఆ రాకులో సంబంధించి ఉంచాలని అన్ని ఫార్మేట్స్ ని రికార్డ్స్ విధిగా నిర్వహించాలని ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, వాటర్, చైర్స్, రాక్స్, బుక్స్, రిజిస్టర్స్, నెట్ కనెక్షన్ వారికి వచ్చిన బడ్జెట్ని అందుబాటులో తీసుకొని వాటి నుంచి ఉపయోగించాలని రసీదులు మెయింటైన్ చేయాలని, డ్రై డే ఫ్రైడే తప్పకుండా పాటించాలని మార్నింగ్ ఓపి డ్యూటీని నిర్వహించి మధ్యాహ్నం ఫీల్డ్ కి తప్పనిసరి వెళ్లాలని ఫేషియల్ అటెండెన్స్ ఇన్ టైం లో రెగ్యులర్ గా ఉండాలని పేర్కొన్నారు. డిప్యూటీ డిఎండిహెచ్వో డాక్టర్ సైదులు మాట్లాడుతూ తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని తల్లికి గర్భిణీ ఆయన దగ్గర నుంచి పూర్తిగా సర్వీసెస్ అందించాలని అలాగే బిడ్డలకు పూర్తిగా ఇమినేషన్ అందించాలని తల్లి బిడ్డ పూర్తి బాధ్యత వారిదేనని తల్లికి నార్మల్ డెలివరీస్ అయ్యే విధంగా ప్రోత్సహించాలని నార్మల్ డెలివరీస్ దగ్గర నుంచి తల్లిని బిడ్డని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు మానవత్వంతో నిర్వహించాలని తెలిపారు. వివో. ఎన్ సి డి డాక్టర్ రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, మనము నిర్వహించే ప్రతి పనిని సక్రమంగా చేయనట్లయితే మనకి ఎవరైనా స్టేట్ ఆఫీసర్ గానీ జిల్లా కలెక్టర్స్ గానీ వచ్చినప్పుడు మనము ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రతి ఒక్కరు కూడా చిత్తశుద్ధితో ఆత్మ అభిమానంతో మన ఓపి, ఫీల్డ్ డ్యూటీ కి వెళ్లి సర్వీసెస్ నిర్వహించి రిపోర్ట్స్ మొత్తం పూర్తిగా మెయింటైన్ చేయాలని తెలియజేశారు. బడ్జెట్ కూడా పూర్తిగా వినియోగిస్తూ రసీదులు మెయింటైన్ చేస్తూ, తీర్మానించిన తర్వాత మాత్రమే ప్రతి ఒక్క పైసా కూడా తీయాలని వాటిని బాధ్యతగా వినియోగించాలని డ్యూటీస్ నిర్వహించాలని తెలియజేశారు. 12 టైప్స్ ఆఫ్ సర్వీసెస్ విధిగా నిర్వహించాలని సక్రమంగా ప్రజలలో వ్యాధులు ప్రబలకుండా భయాందోళనలు చెందకుండా ప్రతి ఒక్కరి బాధ్యత మీపై ఉందని, బీపీలు గాని ఏవైనా చెకప్ చేయడం వారి హెల్త్ కి సంబంధించిన ప్రతి మెడిసిన్ వారికి అందజేయడం మీయొక్క బాధ్యత ని నీ బాధ్యతను మర్చిపోకుండా ఎంతో ఔదార్యంతో సేవలు ఉన్నతంగా అందించాలని తెలియజేయడం జరిగింది. పి ఓ. సి హెచ్ ఐ డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ మీకు అందించే బడ్జెట్ ప్రతిదీ కూడా విధిగా మీరు ఉపయోగించినట్లయితే మళ్లీ కొత్త బడ్జెట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు కూడా తీర్మానం చేసిన తర్వాత బడ్జెట్ని ఉపయోగించాలని మీకు సంబంధించిన బుక్స్ గాని, రాక్స్ గాని, ప్రతి ఐటమ్ ని కొనుక్కోవచ్చని ప్రతిదీ కూడా రసీదు తీసుకొని మెయింటైన్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# సర్వజ్ఞలో నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని వి.డి.వోస్ కాలనీలోగల సర్వజ్ఞ పాఠశాలలో నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్దేశకులు ఆర్. వి. నాగేంద్రకుమార్, నీలిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడంతూ గడిచిన ప్రతి సంవత్సరం అనేక కొత్త పాఠాలను నేర్పుతుందని, నూతన సంవత్సరంలో విజయశిఖరాలను చేరుకోవాలంటే మంచి ఆలోచనలు, ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణ, సమయపాలన, అధ్యయనం ఇంగితజ్ఞానం వంటి సద్గుణాలను అలవరచుకోవాలని అలాగే మన ఉన్నతికి అవరోధాలుగా నిలచే అవలక్షణాలు కోపం, బద్ధకం, నిర్లక్ష్యం వంటి వాటిని గడించిన ఏడాదిలోనే వదిలేయలన్నారు. నూతన సంవత్సరం సర్వమానవాళికి, జీవకోటికి అనంతమైన శుభాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్చేసి, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి



## ఇసుక అక్రమ రవాణా

# నియంత్రణపై కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల తెలంగాణ ముచ్చట్లు**

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెకోపోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ్ల నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిపులో దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరుగలేదని తెలిపారు. ఓవర్ లోడ్తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని. తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి ఏసిపి కార్యాలయం తనిఖీ

- రామగుండం సీపీ శ్రీనివాస్

**బెల్లంపల్లి ,తెలంగాణ ముచ్చట్లు**

వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఏసిపి కార్యాలయం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి మంగళవారం తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కి ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు. సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రవి కుమార్ ని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా బెల్లంపల్లి సబ్`డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ...

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతో పాటు, ప్రోయాక్టీవ్ పోలీసింగ్ ఉండాలి. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణ, కట్టడికి ముందస్తు ప్రణాళికతో ఉండాలని క్రైమ్ రేట్ ఇంకా తగ్గించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ఈ తనిఖీలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజాలోద్దీన్, తాండూర్ సీఐ కుమారస్వామి, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



# ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో బైండ్ల వర్గానికి మొదటి ప్రాధాన్యత కల్పించాలి

- బైండ్ల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏకసభ్య కమీషన్ కు వినతి పత్రం
- జాతీయ అధ్యక్షులు రాసమోని బాలరాజు

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో బైండ్ల వారికి అన్ని రంగాల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని బైండ్ల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు రాసమోని బాలరాజు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ గారికి వినతి పత్రం అందజేశారు.సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ బహిరంగ విచారణార్థం తెలంగాణ జిల్లాల వినతుల సేకరణలో బాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన ఏకసభ్య కమీషన్ బైండ్ల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి మహబూబ్ నగర్ జిల్లా సామూహిక సముదాయ భవనం లోని కలెక్టర్ చాంబర్ లో బైండ్ల వారిని ఏ గ్రూపులో చేర్చాలని విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ పరంగా వెనుకబడి ఉన్న బైండ్ల వారికి అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని బైండ్ల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు రాసమోని బాలరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెన్నారం కిష్టప్ప ప్రధాన కార్యదర్శి రాస మోని మురళీమోహన్ అధికార ప్రతినిధి బిజినపల్లి కురుమయ్య జిల్లా కోశాధికారి ఆర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ సప్లై అమాలీల ఎగమతి దిగుమతుల

# రేట్లు ఒప్పందాన్ని అమలు పరచాలి


- సిఐటియు

**మధిర, తెలంగాణ ముచ్చట్లు:**

సివిల్ సప్లై హమాలీల, జిసిసి హమాలీల ఎగుమతి దిగుమతి రేట్లు ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు కనుగుణంగా ఏరియర్స్ చెల్లించాలని మంగళవారం మధిర సివిల్ సప్లై కార్మికులు సమ్మె నోటీసు ను అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు మధిర మండల కన్వీనర్ పడకంటి మురళి మాట్లాడుతూ

పౌరసరఫలాల సంస్థ, జెసిసి హమాలీల వేతన పందాన్ని వెంటనే అమలు పరచకపోతే జనవరి 1 వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీలు లందరూ సమ్మెలోకి వెళ్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సివిల్ సప్లైస్ మరియు జిసిసి హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసిందని, 2024, 2025 నూతన రేట్లు ఒప్పందాన్ని కోరుతూ హమాలీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రెట్ల ప్రస్తుతం ఉన్న 26/ నుండి 29 రూపాలుగా అనగా 3/ రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియాస్ తో సహా చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లించిన వేతనం పైన 1000/అదనంగా పెంచుతామని, బోనస్ 6,500 నుండి 7500కు యూనిఫామ్ సిస్టింగ్ చార్జి 1300 నుండి 1600 వరకు దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్ కి 800 నుండి 900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జెసిసి అమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు కావస్తున్న జరిగిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడ0 హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటి లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేనియెడల 2025 జనవరి 1వ తేదీ నుండి హమాలీలు నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రి నాగ మల్లేశ్వరరావు, చింతల నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**బోథ్ ,తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వారి అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం పలువురు ఆదివాసి నాయకులు గ్రామ పటేళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్, చైర్మన్ గంగారెడ్డి లు మాట్లాడుతూ ఆదివాసి గ్రామాలకు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదివాసి గ్రామాల ప్రజలు కష్టసుఖాలను తెలుసుకోవడం, వారి ఆచార సంప్రదాయాలను, పల్లెలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పిప్పలదరి నుండి సుభాష్ బృందం, కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామస్తులు, కేశవ గూడ, జైతుగుడా, పటేన్లు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## రైతుల ఖాతాలలో

# 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల తెలంగాణ ముచ్చట్లు**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 73 వేల 741 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 23 వేల 982 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 8 వేయి 169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 147 పరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

- మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్

**మంచిర్యాల్ తెలంగాణ ముచ్చట్లు**



మంచిర్యాల జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి మంచిర్యాల డీసీపీ భాస్కర్ మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. ఒత్తిడికి లోను కాకుండా ఉత్సాహంతో ముందుకు సాగాలని అన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఆలయ పూజారులకు రూ.18,000 గౌరవ వేతనం

**డీల్లి, తెలంగాణ ముచ్చట్లు**

దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పూజారులు, గ్రంథీలపై వరాల జల్లు కురిపించారు. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే 'పూజారీ గ్రంథీ సమ్మాన్ యోజన' కింద ప్రతి అర్చకుడికి, గురుద్వారాల్లోని గ్రంథీలకు నెలకు రూ.18,000 చొప్పున గౌరవ వేతనంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ మంగళవారం నుంచి ప్రారంభం అవుతుందని, కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ ఆలయంలో తానే ఈ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిస్తానని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు.

**అడ్డుకుంటే మహాపాపం!**

పనిలోపనిగా బీజేపీపై అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. మహిళా సమ్మాన్ యోజనను బీజేపీ ఆపాలని చూస్తోందని విమర్శించారు. అదే విధంగా ఈ 'పూజారీ గ్రంథీ సమ్మాన్ యోజన' పథకాన్ని కూడా అడ్డుకోవాలని చూస్తే వారికి మహా పాపం తగులుతుందని వ్యాఖ్యానించారు.

**ఇమామ్‌ల ఆందోళన**

మరోవైపు, తమకు నెలవారీగా అందిస్తామన్న గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలంటూ మసీదుల ఇమామ్‌లు సోమవారం దిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ నివాసం బయట ఆందోళనలకు దిగడం గమనార్హం.

**ఆర్థిక సాయం చేయండి: సిసోదియా**

దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా ప్రజలకు ఓ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఆర్థిక సాయం చేయాలని నేరుగా ప్రజలను కోరారు. దిల్లీలోని జంగ్‌పుర అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి దిగిన సిసోదియా ప్రజల మద్దతు కోరుతూ, ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫాంను ప్రారంభించారు. దీని ద్వారా తనకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.'ప్రస్తుతం నేను దిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగాను. మీ మద్దతుతో ఇన్నాళ్లూ విజయం సాధిస్తూ వచ్చాను. ఈసారి కూడా మీ సహకారం నాకు కావాలి. దయుంచి నాకు ఆర్థిక సాయం చేయండి. మీరు అందించే విరాళం దిల్లీలో ఉద్యోగ, విద్యా పురోగతికి ఉపయోగపడుతుంది' అని మనీశ్ సిసోదియా పేర్కొన్నారు.





# జనవరి 9న అధికారిక లాంఛనాలతో జిమ్మీ కార్టర్ అంత్యక్రియలు!

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ అంత్యక్రియలు జార్జియాలో జనవరి 4న ప్రారంభమై జనవరి 9తో ముగియనున్నాయి. ఆయన పార్థివ దేహాన్ని జార్జియా, వాషింగ్టన్ డీసీ తదితర ప్రాంతాలకు ప్రజల సందర్శనార్థం తీసుకెళ్లనున్నారు.

జనవరి 4 (శనివారం)

జార్జియాలోని ఫోబ్ సమ్టర్ మెడికల్ సెంటర్‌కు శనివారం ఉదయం 10.15 గంటలకు కార్టర్ కుటుంబం రాకతో అంత్యక్రియ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ప్రస్తుత, మాజీ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కార్టర్ భౌతిక కాయాన్ని ప్రత్యేక వాహనంలోకి (మోటార్ కేడ్) తీసుకెళ్తారు. ఈ వాహనం కార్టర్ స్వస్థలమైన జార్జియాలోని ప్లెయిన్స్‌కు వెళ్తుంది. ఉదయం 10.50 గంటలకు కార్టర్ కుటుంబం తాలూక పొలం దగ్గర కాసేపు ఆగుతుంది. అప్పుడు నేషనల్ పార్క్ సర్వీస్ చారిత్రక ఫామ్ బెల్‌ను 39 సార్లు మోగిస్తుంది. ఆ తరువాత తిరిగి అట్లాంటాకు మోటర్ కేడ్ ఉదయం 10.55 గంటలకు బయలుదేరుతుంది. ఇది మధ్యాహ్నం 3 గంటలకు జార్జియా స్టేట్ క్యాపిటల్ వద్ద ఆగుతుంది. కార్టర్ ప్రెసిడెన్షియల్ సెంటర్ వద్ద కార్టర్ భౌతిక కాయానికి పలువురు సంతాపం తెలియజేస్తారు. జనవరి 5, 6వ తేదీన కార్టర్ భౌతికకాయం అక్కడే ఉంటుంది.

జనవరి 7

కార్టర్ ప్రెసిడెన్షియల్ సెంటర్ నుంచి మోటార్ కేడ్ ఆదివారం ఉదయం 9.30 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 10 గంటలకు జార్జియాలోని డాబిన్స్ ఎయిర్ రిజర్వ్ బేస్‌కు చేరుకుంటుంది. అక్కడ నుంచి వాషింగ్టన్‌కు వెళ్లడానికి స్పెషల్ ఎయిర్ మిషన్ 39లో ప్రయాణిస్తారు. స్పెషల్ ఎయిర్ మిషన్ 39 మధ్యాహ్నం 12.45 గంటలకు మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు చేరుకుంటుంది. రాత్రి 7 గంటలకు ప్రజల సందర్శనార్థం యూఎస్ క్యాపిటల్‌లో ఉంచుతారు. జనవరి 8న కూడా కార్టర్ భౌతిక కాయాన్ని అక్కడే ఉంచుతారు.

జనవరి 9

కార్టర్ యూఎస్ క్యాపిటల్ నుంచి మోటర్ కేడ్ ఉదయం 9 గంటలకు బయలుదేరుతుంది. 9.30 గంటలకు వాషింగ్టన్ నేషనల్ కేథడ్రల్‌కు చేరుకుంటుంది. స్పెషల్ ఎయిర్ మిషన్ 39లో మధ్యాహ్నం 2 గంటలకు జార్జియాలోని ఫోర్ట్ మూర్‌లోని లాసన్ ఆర్మీ ఎయిర్ ఫీల్డ్‌కు కార్టర్ కుటుంబ సభ్యులు చేరుకుంటారు. ఆ తర్వాత ప్లెయిన్స్‌లోని మరనాత బాప్టిస్ట్ చర్చికి మోటర్ కేడ్ వెళ్తుంది. ఆ తర్వాత మోటార్ కేడ్ కార్టర్ నివాసానికి చేరుకుంటుంది. అంత్యక్రియలు జరుగుతాయి.



# పుతిన్‌కు కిమ్ న్యూ ఇయర్ గ్రీటింగ్స్

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

ఉత్తరకొరియారష్యా మధ్య స్నేహం రోజురోజుకీ మరింతగా బలపడుతోంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు లేఖ రాశారు. అందులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారని స్థానిక మీడియా పేర్కొంది.

**రష్యా విజయం సాధించాలని ఆకాంక్ష**

కిమ్ జోంగ్ ఉన్ పుతిన్‌తో పాటు రష్యాన్ ప్రజలకు, అలాగే ఆ దేశ బలగాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రష్యాతో తమ దేశ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేస్తామని అన్నారు. అంతేకాదు 2025లో నియో నాజీయిజాన్ని ఓడించి రష్యా సైన్యం, ప్రజలు విజయాన్ని దక్కించుకోవాలని కిమ్ ఆకాంక్షించారు.

**బలపడుతున్న స్నేహబంధం**

ఈ ఏడాది మాస్కోలో కిమ్, ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24 ఏళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు పలు ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. శత్రుదేశం దాడి చేస్తే ఈ రెండూ ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో మాస్కోకు కిమ్ అండగా నిలిచారు. 10వేల మంది సైనికులకు రష్యాకు సాయంగా పంపించారు. వారు రష్యా తరఫున యుద్ధంలో పోరాడుతున్నారు. మాస్కోలో వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి కదన రంగంలోకి దింపినప్పటికీ, భాష సమస్య కారణంగా కొరియన్ సేనలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉక్రెయిన్ బలగాల చేతుల్లో హతమవుతున్నట్లు కథనాలు వస్తున్నాయి. మరోవైపు రష్యా ఉత్తర కొరియా దేశాల మధ్య స్నేహం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.


**కూతురితో కలిసి**

కొత్త ఏడాదికి ముందు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తమ దేశ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ఇందుకోసం కల్మా జిల్లా వోన్సన్‌లో ఉన్న ఓ టూరిస్ట్ రిసార్ట్‌ను కుమార్తెతో కలిసి ఆయన సందర్శించారు. అక్కడున్న సౌకర్యాలను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న కట్టడాల పనులపై అధికారులను ఆరా తీశారు. సమీపంలోని ఓ బీచ్‌లో కాసేపు నడిచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఉత్తర కొరియా అధికారిక మీడియా విడుదల చేసింది. కల్మాలోని టూరిస్ట్ రిసార్ట్ 2025లో పర్యాటకులకు అందుబాటులోకి వస్తుందని తెలుస్తోంది. గతంలో పర్యాటకం ద్వారా ఆదాయాన్ని సంపాదించడానికి ఉత్తర కొరియా యత్నించింది. 2020లో కొవిడ్ తర్వాత పర్యాటకులను అనుమతించట్లేదు. రష్యాకు చెందిన కొందరు అధికారులకు మాత్రమే అనుమతిచ్చింది. ఈ ఏడాది మళ్లీ పర్యాటకులను అనుమతిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# పీకే బిగ్ పొలిటికల్ గ్యాంబుల్!

- బిహార్‌లో అవినీతి నిర్మూలించాలి.
- బీపీఎస్‌సీ అభ్యర్థులకే నా మద్దతు.
- విద్యార్థులపై లాఠీఛార్జ్ కరెక్ట్ కాదు.
- అలా జరగకుంటే విద్యార్థుల నాయకత్వం వహిస్తా.
- పోలీసులను కోర్టుకు ఈడుస్తా!
- ప్రభుత్వానికి 48 గంటల డెడ్‌లైన్.

**తెలంగాణ ముచ్చట్లు, బీహార్**



గత రెండు రోజుల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ తీరు ఇది. తన వ్యాఖ్యలు, బీపీసీఎస్ విద్యార్థుల నిరసనలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ప్రశాంత్ కిశోర్ బిహార్ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించారు. ఈ రెండు రోజుల్లో చాలా నాటకీయ పరిణామాలు జరిగాయి. ఇవన్నీ చూస్తే 2025లో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రశాంత్ కిశోర్ సమరశంఖం పూరించారా అనే సందేహం కలుగకమానదు. అందులో భాగంగానే విద్యార్థులను రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ ప్రశాంత్ కిషోర్ పెద్ద పొలిటికల్ గ్యాంబుల్‌కు తెర లేపారా? పొలిటికల్ స్పేస్ క్రియేట్ చేసుకోవడానికే ప్రశాంత్ కిశోర్ ప్రయత్నస్తున్నారా? అసలు బిహార్‌లో ఏం జరుగుతోంది? బీపీఎస్‌పీ పరీక్షలో ఏం జరిగింది? అభ్యర్థులు ఎందుకు నిరసనలు చేస్తున్నారు? వారి డిమాండ్‌లు ఏంటి? ప్రతిపక్ష ఆర్‌జేడీ వ్యక్తం చేస్తున్న అనుమానాలు నిజమేనా? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**బీపీఎస్‌సీ అభ్యర్థుల నిరసనలకు కారణమేంటి?**

డిసెంబర్ 13న బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్‌సీ) కంబైన్డ్ కాంపిటీటివ్ పరీక్షలను నిర్వహించింది. దాదాపు 5 లక్షల మంది అశావహులు 900 ఎగ్జామ్ సెంటర్లలో పరీక్షలు రాశారు. అయితే పరీక్ష ప్రశ్నాపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడం వల్ల గత కొన్ని రోజులుగా నిరుద్యోగులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. పరీక్షను రద్దు చేసి కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే, ఈ ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది. ఈ అంశంపై బీపీఎస్ పరీక్షల కంట్రోలరు రాజేశ్‌కుమార్ సింగ్ శుక్రవారం వివరణ ఇచ్చారు. పరీక్షలను పారదర్శకంగానే నిర్వహించామని, బీపీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్షను ఎట్టిపరిస్థితుల్లోనూ రద్దు చేసేది లేదన్నారు. ఏప్రిల్‌లో జరగనున్న పరీక్షలపై అభ్యర్థులు దృష్టి పెట్టాలని సూచించారు. దీంతో విద్యార్థులు తమ ఆందోళనలను ఉద్ధృతం చేశారు. అయితే, పట్నాలోని బాపు పరీక్ష పరిసర్‌లో(ఓ పరీక్ష కేంద్రం) ఎగ్జామ్ రాసిన 10,000 మంది అభ్యర్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించడానికి బీపీఎస్‌సీ సిద్ధంగా ఉందని అంతకుముందు ప్రభుత్వం చెప్పినట్లు సమాచారం. డిసెంబర్ 13న ప్రశ్నాపత్రం లీక్ అయిందని విద్యార్థులు పరీక్షలు బహిష్కరించారు. పరీక్షను రద్దు చేయడానికి కుట్రలో భాగంగానే ఎగ్జామ్ జరుగుతుండగా అంతరాయం కలిగించారని బీపీఎస్‌సీ స్పందించింది.

**పీకే ఎంట్రీ- లాఠీ ఛార్జ్!**

ఆందోళలను ఉద్ధృతం చేసిన అభ్యర్థులు బీపీఎస్‌సీ పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 13 నుంచి గర్దాని బాగ్ వద్ద నిరసనలు చేస్తున్నారు. ఆందోళన చేస్తున్న బీపీఎస్‌సీ అభ్యర్థులకు ప్రతిపక్ష ఆర్‌జేడీ, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం (డిసెంబర్ 29) నిరసన చేపట్టిన అభ్యర్థులకు మద్దతుగా ప్రశాంత్ కిశోర్ పట్నాలోని గాంధీ మైదాన్ వద్దకు వచ్చారు. అనంతరం అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంతలో అనూహ్యంగా నిరసన చేస్తున్న అభ్యర్థులు ముఖ్యమంత్రి నివాసం వైపు ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు నిరసనకారులను అటు వైపు రావద్దని హెచ్చరించారు. అయినా సీఎం నివాసం వైపు ర్యాలీగా కొనసాగింది. ఈ క్రమంలో నిరసన కారులను అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. జల ఫిరంగులు ప్రయోగించారు. ఇది జరగడానికి కొద్ది సేపటి ముందే ప్రశాంత్ కిశోర్ అక్కడి నుంచి వెళ్లిపోవడం గమనార్హం. అభ్యర్థులపై లాఠీ ఛార్జ్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. అయితే, లాఠీఛార్జ్‌కు ముందు ప్రశాంత్ నిష్క్రమణ, అభ్యర్థులు గాంధీ మైదానం వైపు వెళ్లడంపై ఆర్‌జేడీ పలు అనుమానాలు వ్యక్తం చేసింది.

**పీకేకు నిరసన సెగ!**

లాఠీఛార్జ్ తర్వాత మళ్లీ నిరసనకు దిగిన అభ్యర్థుల వద్దకు ప్రశాంత్ కిశోర్ వెళ్లారు. అయితే పీకే వెళ్లగానే అభ్యర్థులు 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసనకారులకు, ప్రశాంత్ కిశోర్ మధ్య వాగ్వాదం జరిగింది. 'మా వద్ద దుప్పట్లు తీసుకుని మా ముందే యాటిట్యూడ్ చూపిస్తున్నారా?' అని ప్రశాంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కోపోద్రిక్తులనై అభ్యర్థులు 'లాఠీ ఛార్జ్ జరినప్పుడు ఏమయ్యావ్?' అంటూ నిలదీశారు.

**బీజేపీ బీ-టీమ్!**

ముఖ్యమంత్రి నివాసం వైపు నిరసనకారులు ర్యాలీగా వెళ్లేలా వారిని తప్పుదోవ పట్టించారని ప్రశాంత్ కిశోర్‌ను ఉద్దేశించి ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్ అన్నారు. "అభ్యర్థుల నిరసనల వల్ల ప్రభుత్వానికి వణుకు పుట్టింది. నేను ఇటీవల అభ్యర్థుల వద్దకు వెళ్లి మద్దతిచ్చా. ఈ క్రమంలో కొందరు ప్రభుత్వానికి బీటీమ్‌గా వ్యవహరించారు. అధికారుల హెచ్చరికలు ఉన్నప్పటికీ నిరసనకారులు గాంధీ మైదాన్ వైపు ర్యాలీగా వెళ్లేలా తప్పుదోవ పట్టించారు. అభ్యర్థులు లాఠీ ఛార్జ్ ఎదుర్కొనే సమయంలో నాయకత్వం వహించడానికి వచ్చినవారు పారిపోవడం ఎంచుకున్నారు" అని తేజస్వి ఎద్దేవా చేశారు.

**'పొలిటికల్ మైలేజ్ కోసం కాదు'**

ఆర్‌జేడీ ఆరోపణలను ప్రశాంత్ కిశోర్ ఖండించారు. పొలిటికల్ మైలేజీ కోసం విద్యార్థును ఉపయోగించుకోవడం లేదని చెప్పారు. "సాధారణంగా నేను నిరసనలలో పాల్గొనను. విద్యార్థులను కొట్టినప్పుడు మాత్రమే నేను అక్కడికి వెళ్లాను. తప్పు ప్రభుత్వానిదా లేక విద్యార్థులదా అనేది నా సమస్య కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యార్థులను లాఠీలతో కొట్టకూడదు. నేను అభ్యర్థులకు మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చాను. నేను అక్కడ ఉన్నప్పుడు వారిని ఎవరూ ముట్టుకోలేదు. కానీ నేను వెళ్లిన తర్వాత విద్యార్థులను పోలీసులు కొట్టారు. అది చాలా తప్పు. నేను ఇప్పటికీ బిహార్‌లోనే ఉన్నాను. ఒకవేళ విద్యార్థులు గాయాలపాలైతే, బాధ్యులు పర్యవసానాలు ఎదుర్కొవాల్సి ఉంటుంది. వారిపై కేసులు వేస్తాము. సమాధానం చెప్పేలా చేస్తాము" అని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు.

**ప్రభుత్వానికి డెడ్‌లైన్!**

"మేము బిహార్ చీఫ్ సెక్రటరీని కలిశాము. మాకోసం సమయం కేటాయించి మమ్మల్ని, విద్యార్థులను కలిసినందుకు ధన్యవాదాలు. కానీ సీఎస్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. బహుశా ఆయనకు సీఎం నుంచి క్లియరెన్స్ కావాలేమో. మా డిమాండ్లు ప్రభుత్వం ముందు పెట్టి 48 గంటల సమయం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈరోజు సీఎం పట్నాలో లేరు. ఈ రాత్రికి తిరిగి వస్తారు. ప్రభుత్వం కావాలంటే 48 గంటల్లో పరిష్కారంతో రావచ్చు. సీఎం ఆహ్వానిస్తే మేము, విద్యార్థులంతా ఆయనను కలుస్తాం. 48 గంటల్లోగా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోతే, విద్యార్థులు నిరసనకు సంబంధించి ఏ నిర్ణయం తీసుకున్నా చెల్లుబాటు అవుతుంది" అని ప్రశాంత్ కిశోర్ అన్నారు.

**ఎన్‌డీఏతో పొత్తు- అందుకేనా ఇదంతా?**

ఇదిలా ఉండగా, ఈసారి ఎన్‌డీఏ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని, అందులో ఎలాంటి అనుమానాలు లేవని ఇటీవల బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్, ఆర్‌జేడీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. బీజేపీకి ప్రశాంత్ కిశోర్ బీటీమ్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రశాంత్ కిశోర్ ఎన్‌డీఏలో కలుస్తారా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.



# అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ పేరుతో ఇండియాలో ఓ గ్రామం ఎక్కడంటే?

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. జిమ్మీ కార్టర్‌కు భారత్‌తో అవినాభావ సంబంధం ఉంది. ఆయన పేరుతో హరియాణాలో ఓ గ్రామమే ఉంది. అమెరికా అధ్యక్షుడి పేరిట భారత దేశంలో గ్రామమా? అని ఆశ్చర్యపోకండి. దీని వెనుక ఓ పెద్ద కథ ఉంది. అదేంటంటే?

**భారత పర్యటన**

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది. ఆ తరువాత భారత్‌లో మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది. ఈ సర్కార్ ఏర్పడిన కొద్ది రోజులకే 1978 జనవరి 3న అప్పటి అమెరికా అధ్యక్షుడైన జిమ్మీ కార్టర్ సతీసమేతంగా భారత్‌లో పర్యటించారు. అందులో భాగంగానే ఆయన దిల్లీకి దగ్గరలో ఉన్న 'దౌలత్పుర్ నసీరాబాద్' అనే పల్లెటూరుకు వెళ్లారు. దీనితో ఆ గ్రామానికి 'కార్టర్‌పురి' అని నామకరణం చేశారు.

**జిమ్మీ తల్లి వాలంటీర్‌గా పనిచేసిన గ్రామం!**

కేవలం జిమ్మీ కార్టర్ పర్యటించినందుకే ఈ పేరు పెట్టలేదు. జిమ్మీ కార్టర్ తల్లి లిలియన్ 1960 చివర్లో హరియాణాలోని దౌలత్పుర్ నసీరాబాద్‌లో పీస్ కార్ప్స్‌లో ఆరోగ్య వాలంటీర్‌గా పనిచేశారు. ఇలా అనేక కారణాల వల్ల జిమ్మీ కార్టర్ పేరును 'దౌలత్పుర్ నసీరాబాద్'కు పెట్టారు. జిమ్మీ కార్టర్ అధ్యక్ష పదవిలో ఉన్నంత కాలం వైట్‌హౌస్, కార్టర్‌పురి మధ్య సంబంధాలు కొనసాగాయి. జిమ్మీ కార్టర్ 2002లో నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నప్పుడు కార్టర్‌పురి గ్రామంలో సంబరాలు మిన్నంటాయి. దీనికి చిహ్నంగానే అప్పటి నుంచి ఇప్పటి వరకు జనవరి 3న కార్టర్‌పురిలో సెలవు దినంగా జరుపుకుంటారు. ఈ విధంగా జిమ్మీ కార్టర్ పర్యటన ఇరుదేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేసింది.
కీలక వ్యాఖ్యలు జిమ్మీ కార్టర్ ఎప్పుడూ భారత్‌కు మంచి మిత్రుడిగా ఉన్నారు. 1978 జనవరి 3న రాష్ట్రపతి భవన్‌లోని అశోక హాల్‌లో దిల్లీ డిక్లరేషన్‌పై ఆయన సంతకం చేశారు. అప్పుడే కార్టర్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. "పౌరులకు సేవ చేయడానికే ప్రభుత్వం ఉంటుంది. అంతేకానీ ప్రజలు చేత సేవలు చేయించుకోవడానికి కాదు. భారతదేశం ఎన్నో వైవిధ్యాలు కలిగిన దేశం. అయినప్పటికీ రాజకీయ ఐక్యతను సాధించింది. దేశంలోని వివిధ సంస్కృతులు, భాషలు, మతాలు ఉన్నప్పటికీ, వారంతా స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఉండడానికి వీలు కల్పించింది." అని అన్నారు.ఇందిరా గాంధీ హయాంలో ప్రకటించిన ఎమర్జెన్సీని దృష్టిలో ఉంచుకుని అప్పట్లో కీలక వ్యాఖ్యలు చేశారు కార్టర్. "భారత్ రాజకీయంగా అపురూపమైన విజయాలు సాధించింది. కానీ ఆర్థిక, సామాజిక పురోగతి సాధించాలంటే నిరంకుశత్వాన్ని, నిరంకుశ సిద్ధాంతాలను వదులుకోవాలి. ఒకవేళ నిరంకుశ పాలన ఏర్పడితే అది దేశానికే చేటు తెస్తుంది" అని పార్లమెంట్ సభ్యులతో అన్నారు.

**ప్రజాస్వామ్యమే గెలిచింది!**

ఎమర్జెన్సీ తరువాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఓడిపోవడం గురించి కూడా జిమ్మీ కార్టర్ మాట్లాడారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ప్రజలు చాలా తెలివిగా ఆలోచించారు. తమకు స్వేచ్ఛకు భంగం కలిగించిన ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారు. ఇది గొప్ప ప్రజాస్వామ్య విజయం" అని వ్యాఖ్యానించారు.

**భారత్-అమెరికా సంబంధాలు బలోపేతం**


1971 భారత్‌పాక్ యుద్ధంలో అమెరికా బాహాటంగానే పాకిస్థాన్‌కు మద్దతు పలికింది. దీనితో భారత్, అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సరిగ్గా ఆ సమయంలోనే జిమ్మీ కార్టర్ భారత పర్యటనకు వచ్చారు. ఇది లాంఛనప్రాయంగా మిగలలేదు. ఇరుదేశాల మధ్య పరస్పర గౌరవం, భాగస్వామ్యం, విశ్వాసం పెరగడంలో కీలక భూమిక పోషించింది. జిమ్మీ కార్టర్ చేపట్టిన ఆ పర్యటన భారత్అమెరికా మధ్య మైత్రిని పెంచింది.



# వరల్డ్ వైడ్‌గా న్యూ ఇయర్ ఫీవర్

**తెలంగాణ ముచ్చట్లు, సెంట్రల్ డెస్క్**

ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర సందడి మొదలైంది. ప్రపంచంలో అన్ని దేశాల కన్నా ముందే పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే (3.30PM IST) నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ (3.45PM IST) 2025లోకి ఎంటర్ అయింది. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరంలో ప్రజలు 2024కు వీడ్కోలు పలికి 2025కు ఆనందోత్సాహాలతో ఆహ్వానం పలికారు. ఆ నగరంలోని ప్రఖ్యాత స్కైటవర్ వద్ద జరుగుతున్న వేడుకలకు ప్రజలతో పాటు పర్యటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కౌంట్ డౌన్ ముగియగానే విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. బాణసంచా వెలుగులతో స్కైటవర్ పరిసర ప్రాంతాలు ప్రకాశవంతంగా మారాయి. పలు చోట్ల ఏర్పాటు చేసిన లేజర్, ఫైర్‌వర్క్ షోలు కూడా ఆకట్టుకుంటున్నాయి.ఆస్ట్రేలియాలోనూ కొత్త సంవత్సర వేడుకలు అట్టహాసంగా మొదలయ్యాయి. భారత కాలమానం ప్రకారం సిడ్నీ ప్రజలు సాయంత్రం ఆరున్నర గంటలకు కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ప్రఖ్యాత సిడ్నీ హార్బర్ వద్ద జరుగుతున్న వేడుకలకు భారీగా తరలివచ్చిన ప్రజలు నూతన సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలికారు. కౌంట్ డౌన్ పూర్తి కాగానే సిడ్నీ హార్బర్ కు సమీపంలోని వంతెనపై బాణసంచా రివ్వున ఎగిసింది.



# అదుపుతప్పి నదిలో పడిన ట్రక్కు 71 మంది మృతి!

**తెలంగాణ ముచ్చట్లు, బీహార్**

దక్షిణ ఇథియోపియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివాహ వేడుక నుంచి తిరిగి వస్తున్న ఓ ట్రక్కు అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో దాదాపు 71 మంది మరణించారు. గెలాన్ వంతెనపై నుంచి ట్రక్కు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సహాయక చర్యలు చేపట్టడంలో జాప్యం జరగడంతోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. నది ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందువల్ల కర్రల సహాయంతో బాధితులను కాపాడేందుకు ప్రయత్నించామని స్థానికులు చెప్పారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మరో వివాదంలో మోహన్‌బాబు కుటుంబం



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: కుటుంబ గొడవలతో వీధికెక్కిన సినీనటుడు మోహన్‌బాబు ఇంటి వివాదం మరింతగా ముదురుతోంది. చిన్న కుమారుడు మంచు మనోజ్ ఫిర్యాదుపై పహాడీషరీఫ్ ఠాణాలో కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా మరో వివాదంలో మోహన్‌బాబు కుటుంబం చిక్కుకుంది. జల్‌పల్లి అటవీప్రాంతం పక్కనే ఆయన ఇల్లు ఉంది. అక్కడ నెమళ్లు, జింకలు, ఇతర వన్యప్రాణులు ఉన్నాయి. మోహన్‌బాబు పెద్ద కుమారుడు విష్ణుకు సంబంధించిన మేనేజర్ కిరణ్ మరో ఇద్దరితో కలిసి అడవిపందిని వేటాడి ఇంటికి తీసుకెళుతున్న వీడియో మంగళవారం సామాజిక మాధ్యమాల్లో కలకలం రేపింది. నెటిజన్ల మండిపాటు.. వన్యప్రాణులను శిక్షిస్తే అటవీ అధికారులు ఎలా ఊరుకుంటున్నారని సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వెల్లువెత్తాయి. అడవి పందిని వేటాడి తీసుకెళుతున్న దృశ్యాలు తమ దాకా వచ్చాయని, దీనిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి స్పష్టంచేశారు. వన్యప్రాణులను రక్షించాల్సిన బాధ్యత అధికారులకు లేదా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## న్యూఇయర్ వేడుకలు
# కేకులు, స్వీట్ల కోసం బారులు తీరిన జనం

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. మార్కెట్లలో నూతన సంవత్సరం సందడి నెలకొంది. ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి అవసరమైన కేకులు, స్వీట్ల కోసం బేకరీల వద్ద బారులు తీరారు. ఇళ్లను అందంగా అలకరించుకోవడానికి అవసరమైన సామాగ్రితో పాటు ఇంటి ముందు ముగ్గులు వేయడానికి అవసరమైన రంగులు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. అధికారులు, ఆత్మీయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి పుష్ప గుచ్ఛాల షాపులకు అనేక మంది క్యూ కట్టారు. దీంతో పాటు కొత్త సంవత్సరాన్ని పురష్కరించుకుని వస్త్ర దుకాణాలకు ప్రజలు వచ్చి వారికి కావాల్సిన బట్టలను కొనుగోలు చేశారు. దీంతో బెజవాడలోని ప్రధాన మార్కెట్లన్నీ కొనుగోలుదారుల తాకిడితో కిక్కిరిసిపోయాయి. రాకపోకలు సాగించే వాళ్లు అధికంగా ఉండటంతో రోడ్లపై రద్దీ నెలకొంది. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో కొత్త సంవత్సరం ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో చేరి కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన డప్పు కళాకారుల బృందం డప్పులు మోగిస్తూ హుషారెత్తించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. వీరి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




## మద్యం సేవించి నిద్రలోకి
# జారుకున్నాడు తెల్లారేసరికి

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

అతడో పనిపై అక్కడకు వెళ్లాడు. తీరా అక్కడికి వెళ్లాక కావల్సినంత డబ్బుతో పాటు కోరిన మద్యం బ్రాండు కనిపించింది. ఇంకేముంది! వచ్చిన పని పూర్తి చేసి అక్కడే తాగుతూ కూర్చున్నాడు. మత్తులో మునిగిపోయి అక్కడి చిక్కుకుపోయాడు. ఇంతకీ అతడెవరు? వెళ్లిన పనేంటో తెలిస్తే మీరు నవ్వు ఆపుకోలేరంటే నమ్మండి!!మద్యం వ్యసనం ఎంతటి వారినైనా నేలకు దించుతుంది. మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు విచక్షణ కోల్పోతుంటారు. తాము ఎక్కడ ఉన్నామో? ఏం చేస్తున్నామో కూడా వారికి స్పృహ ఉండదు. సరిగ్గా ఇలాంటి ఘటనే తెలంగాణలో చోటు చేసుకుంది. తేలు కుట్టిన దొంగ అన్నట్లుగా దోపిడీకి వచ్చిన ఓ యువకుడు తనకు తెలియకుండానే పోలీసులకు పట్టుబడడం విశేషం.

**'ఫుల్‌గా తాగా.. దమ్ముంటే అరెస్ట్ చేయండి'.. పోలీసులకే సవాల్.. చివరకు...**

మెదక్ జిల్లా నార్సింగిలో కనకదుర్గ మద్యం దుకాణం ఉంది. ఓ దొంగ ఆదివారం అర్ధరాత్రి దుకాణం పై కప్పు రేకులను తొలగించి లోపలికి వెళ్లాడు. క్యాష్ కౌంటర్‌లో నగదు జేబుల్లో పెట్టుకున్నాడు. తాను పట్టుబడకుండా సీసీ కెమెరాల హార్‌డ్‌డిస్క్ కూడా తీసుకున్నాడు. ఇక మనకు అడ్డెవరు లేరులే! అన్నట్లుగా భావించి కనిపించిన సీసాలు తాగేశాడు. రా కొట్టేయడంతో మద్యం మత్తులో నిద్రలోకి జారుకున్నాడు. తెల్లవారినా మత్తు దిగకపోవడంతో సోమవారం ఉదయం షాపు తెరిచిన యజమాని దొంగను గమనించి షాక్ అయ్యాడు.చోరీ చేయడానికి వచ్చాడని తెలిసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడకు చేరుకుని మద్యం మత్తులో ఉన్న దొంగను 108 వాహనంలో సమీపంలోని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే సదరు దొంగ రాత్రి వరకు స్పృహలోకి రాకపోవడం గమనార్హం. మత్తు నుంచి తేరుకోకపోవడంతో అతడు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు? అనే వివరాలు తెలియరాలేదని ఎస్సై అహ్మద్ మొయినుద్దీన్ తెలిపారు. చోరీ విషయమై మద్యం షాపు యజమాని పర్శ గౌడ్ మాట్లాడుతూ తాను ఆదివారం రాత్రి వైన్స్ మూసివేసి ఇంటికి వెళ్లానని తెలిపాడు. సోమవారం ఉదయం షాప్ ఓపెన్ చేసేసరికి ఓ దొంగ మద్యం తాగి సోయిలేకుండా పడిపోయి ఉన్నాడని చెప్పాడు. అర్ధరాత్రి సమయంలో వచ్చి ఉండొచ్చని, పై కప్పు రేకులు కట్ చేసి లోపలికి వచ్చారని వెల్లడించాడు. ఒక్కడే వచ్చాడా లేక మరికొందరు కలిసి వచ్చారా అనే విషయంపై అనుమానం ఉందని తెలిపాడు. షాప్‌లో సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్‌లు, డబ్బు, మద్యం సీసాలను సంచిలో మూట కట్టుకుని వెళ్లిపోవడానికి అంతా సిద్ధం చేసుకున్నాడని, అతిగా మద్యం సేవించడం వల్ల స్పృహ కోల్పోయాడని తెలిపాడు. పోలీసులు విచారణ చేస్తున్నారని, దొంగ స్పృహలోకి రాకపోవడం వల్ల వివరాలు తెలియరావడం లేదని మద్యం దుకాణం జయమాని తెలిపారు.



# అమెరికా ట్రెజరీపై సైబర్ ఎటాక్

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

అగ్రరాజ్యం అమెరికా చైనాపై తీవ్రమైన ఆరోపణలు చేసింది. తమ ట్రెజరీ డిపార్‌ట్‌మెంట్ నెట్‌వర్క్‌పై చైనా హ్యాకర్లు సైబర్ దాడులకు పాల్పడినట్లు గుర్తించామని తెల్పింది. వర్క్‌స్టేషన్లను యాక్సెస్ చేసి, కీలకమైన పత్రాలను దొంగిలించేందుకు చైనా హ్యాకర్లు ప్రయత్నించినట్లు పేర్కొంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ కాంగ్రెస్‌కు రాసిన లేఖలో ఈ విషయాలను వెల్లడించినట్లు ఓ మీడియా సంస్థ బయటపెట్టింది.

**అప్రమత్తమైన అమెరికా**

"వాస్తవానికి ఈ నెల ప్రారంభంలోనే సైబర్ దాడి జరిగింది. థర్డ్ పార్టీ సైబర్ సెక్యూరిటీ సర్వీస్ ప్రొవైడర్స్ సాయంతో హ్యాకర్లు అమెరికా ట్రెజరీ వర్క్‌స్టేషన్లతో సహా, కీలకమైన దస్త్రాలను యాక్సెస్ చేయగలిగారు. అయితే డిసెంబర్ 8న బియాండ్‌ట్రస్ట్ ప్రొవైడర్ దీనిని గుర్తించింది. వెంటనే అప్రమత్తమై ఈ విషయాన్ని ట్రెజరీ విభాగానికి తెలిపింది" అని ట్రెజరీ డిపార్ట్‌మెంట్ అధికార ప్రతినిధి తెలిపారు. అనంతరం చైనా హ్యాకర్లు చేసిన సైబర్ దాడి గురించి, సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ(CISA), ఎఫ్‌బీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అయితే దీనిపై ఎఫ్‌బీఐ అధికారులు స్పందించలేదు.

**ఆధారం లేకుండా ఆరోపణలు చేయవద్దు!**

వాషింగ్టన్‌లోని బీజింగ్ రాయబార కార్యాలయం ఈ ఆరోపణలను ఖండించింది. 'ఎటువంటి వాస్తవ ఆధారాలు లేకుండా మాపై అమెరికా చేస్తున్న ఆరోపణలను గట్టిగా వ్యతిరేకిస్తున్నాం' అని పేర్కొంది. మరోవైపు జార్జియాలోని బియాండ్ ట్రస్ట్ సైతం ఈ సైబర్ దాడి గురించి స్పందించలేదు. అయితే, వారి వెబ్‌సైట్‌లో ఇటీవల తమ కస్టమర్ల భద్రత ముప్పునకు సంబంధించిన ఘటనలు గుర్తించినట్లు తెలిపింది. దీనిపై దర్యాప్తు జరుగుతున్నట్లు వెల్లడించింది. 'బియాండ్ ట్రస్ట్ వివరించిన సైబర్ ఎటాక్ ట్రెజరీ నివేదించిన హ్యాకింగ్ ఘటనకు దగ్గరగా ఉన్నట్లు గుర్తించాం. అయినప్పటికీ ఈ ఘటనపై విచారణ జరగాల్సి ఉంది' అని ఓ సైబర్ సెక్యూరిటీ కంపెనీ అధికారి పేర్కొన్నారు.



# దక్షిణ కొరియా అధ్యక్షుడికి అరెస్ట్ వారెంట్

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అదుపులోకి తీసుకుని, ఆయన కార్యాలయంలో సోదాలు చేసేందుకు కోర్ట్ వారెంట్లు జారీ చేసిందని ఆ దేశ అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. యూన్ దేశంలో మార్షలా ప్రకటించడం తిరుగుబాటును ప్రోత్సహించడమే అవుతుందా? లేదా? అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. ప్రతిపక్షాల నియంత్రణలో ఉన్న నేషనల్ అసెంబ్లీ డిసెంబర్ 14న అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అభిశంసనకు ఓటువేశాయి. దీనితో అప్పటి నుంచి యూన్ అధికారాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అయితే యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలా లేదా తిరిగి నియమించాలా అనేది రాజ్యాంగ న్యాయస్థానం నిర్ణయిస్తుంది.

**విచారణకు హాజరుకాని యూన్**

న్యాయవాదులతో పాటు పోలీసు, రక్షణ మంత్రిత్వశాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం యూన్ సుక్ యోల్‌ను విచారించాల్సి ఉంది. అయితే ఇప్పటికే మూడుసార్లు పిలిచినప్పటికీ యూన్ విచారణకు హాజరుకాలేదు. దీనితో అధికారులు కోర్టును ఆశ్రయించి, అధ్యక్షుడి అరెస్ట్‌కు వారెంట్ జారీ చేయాలని కోరారు. దీనితో కోర్ట్ తాజాగా యూన్‌ను అరెస్ట్ చేసేందుకు అనుమతిస్తూ వారెంట్ జారీ చేసింది. వాస్తవానికి దక్షిణ కొరియా అధ్యక్షుడికి క్రిమినల్ ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపు ఉంటుంది. కానీ ఈ ఇమ్యూనిటీ తిరుగుబాటు, రాజద్రోహం నేరాలకు వర్తించదు.

**జీవిత ఖైదు!**

విచారణలో నేరం నిరూపితం అయితే యూన్‌కు జీవిత ఖైదు లేదా మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉంది. యూన్ సుక్ యోల్ మార్షల్ లా ఉత్తర్వులు జారీ చేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్ (జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా, కేవలం 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. యూన్‌ను తప్పించాలా? లేదా కొనసాగించాలా? అనే అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం 180 రోజుల్లోపు తేల్చనుంది.



# విశాఖ సెంట్రల్ జైలులో సెల్‌ఫోన్ల కలకలం

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

విశాఖ కేంద్ర కారాగారంలో సెల్‌ఫోన్లు దొరకడం కలకలం రేపింది. మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబాన్ని కిడ్నాప్ చేసిన రౌడీషీటర్ ఉన్న పెన్నా బ్యారక్ సమీపంలోని పూలకుండీ కింద 2 సెల్‌ఫోన్లను గుర్తించారు. పూలకుండీ కింద గొయ్యి తీసి రెండు సెల్‌ఫోన్లు, సిమ్‌లు, బ్యాటరీలు దాచి ఉంచారు. సాధారణ తనిఖీల్లో భాగంగా జైలు అధికారులు సోదాలు నిర్వహించగా సెల్‌ఫోన్లు బయటపడ్డాయి. గంజాయి అక్రమ రవాణా ప్యాకింగ్ మాదిరిగానే ఫోన్లు ప్యాక్ చేసి పూలకుండీ కింద దాచారు.ఈ విషయాన్ని జైలు సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ శంకబ్రత బాగ్చి స్వయంగా ఆరిలోవ పోలీసు స్టేషన్‌కు వచ్చి వాటిని పరిశీలించారు. సెల్‌ఫోన్లు ఎక్కడినుంచి వచ్చాయి. లోపలికి ఎలా తీసుకొచ్చారు, వీటిని ఎవరెవరు వినియోగించారన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ సెల్‌ఫోన్ల ద్వారా బయట ఎవరెవరితో మాట్లాడారన్న దానిపై ఆరా తీస్తున్నారు.




## అటెన్షన్ ఆల్ పలు రైళ్ల
# టైమింగ్‌లో మార్పులు

**తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్**

దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు ట్రైన్ టైమింగ్స్, నెంబర్ల మార్పుపై సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు బెస్ట్ సర్వీసెస్ అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.దాదాపు 94 రైళ్ల టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఇందులో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ సైతం ఉంది. విజయవాడ స్టేషన్‌లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన ట్రైన్, మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరనుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు భారీ సంఖ్యలో రత్నాచల్ ట్రైన్‌లో ప్రయాణిస్తుంటారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలంటూ దక్షిణ మధ్య రైల్వే సూచించింది. అదే విధంగా మరిన్ని ట్రైన్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి.రైళ్లు నెంబర్లు మార్పు: దక్షిణ మధ్య రైల్వేలో సుమారు 88 రైళ్ల నెంబర్లను సైతం మార్పులు చేశారు. మరికొన్ని రైళ్లకు ఆగే స్టేషన్ల పెంచారు. వీటిని ప్రయోగాత్మకంగా కొన్ని స్టేషన్లను సెలక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు 14 ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు, 21 ప్యాసింజర్ రైళ్ల వేగాన్ని పెంచుతున్నట్లు ప్రకటనలో తెలిపారు. విజయవాడ మీదుగా కొన్ని కొత్త రైళ్లను సైతం ప్రవేశపెట్టారు.ఎంఎంటీఎస్ రైళ్ల సమయాల్లోనూ మార్పులు: జనవరి 1వ తేదీ నుంచి ఎంఎంటీఎస్ రైళ్ల ప్రయాణ వేళల్లోనూ దక్షిణ మధ్య రైల్వే మార్పులు చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం, కొత్తగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను అనుసంధానం చేసేందుకు వీలుగా ఈ మార్పులు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్ , ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో మారిన ప్రయాణ వేళలు చూసుకోవచ్చని తెలిపింది.



# కొత్త లక్ష్యం.. కృషే సాక్ష్యం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రపంచమంతా మరో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టింది.. ఉమ్మడి జిల్లా ప్రజలు కూడా తమ ఆశయాలు నెరవేరాలని..సమస్యలు తీరాలని, సౌకర్యాలు సమకూరాలని కోటి ఆశలతో వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు కూడా కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని ఇవి నెరవేర్చేందుకు కృషి చేస్తామంటూ.. ఈ ఏడాది తమ ప్రాధాన్యాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు. ఆ వివరాలు ..

**సాగు, తాగునీటికి కృషి: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్, న్యూస్‌టుడే: నిర్మల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా బాటలు వేస్తున్నా. కొత్త సంవత్సరంలో సాగు, తాగునీటికి అధిక ప్రాధాన్యం ఇస్తా. స్వర్ణ ప్రాజెక్టు ఆధునికీకరణ, కాలువలకు లైనింగ్ చేయిస్తా. సరస్వతి ప్రధాన, ఉప కాలువల మరమ్మతులు చేయిస్తా. కాళేశ్వరం ప్రాజెక్టు 27 ప్యాకేజీ పనులు పూర్తిచేయిచండపై దృష్టి పెడుతా. అమృత్ 2.0 పథకంలో తాగునీటి వ్యవస్థ మెరుగు పరుస్తా. తండాలు, గూడెలకు రోడ్లు వేయిస్తా. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉపాధిహామీ పథకం అదనపు నిధులతో అభివృద్ధి పనులు చేపడుతాం. స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటా. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, వైద్య కళాశాలలో వసతుల కల్పన, ఖాళీల భర్తీ చేయిస్తా. నిర్మల్‌లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తే నిధులు ఇవ్వడం లేదు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేవడానికి కృషి చేస్తా. పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటా. చారిత్రక కోటల అభివృద్ధితో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా.

# ఇదిగో నిన్నే...

365 రోజులు ,
12 నెలలు
24 గంటలు నీతోనే ఉంటా..
నాకొంచెం కోపం ఎక్కువ,
అలాగే ప్రేమ కూడా..
ఆ ప్రేమ ఎవ్వరికి కనపడనివ్వను
కోపం మాత్రం ముక్కు మీదే
ఉంటుంది..
అప్పుడప్పుడు బాధపడతాను
అన్నం మానేసి ఆలోచిస్తూ
కూర్చుంటాను..
నువ్వే చూసుకోవాలి ,
కాలాన్ని తోసెయ్యాలి..
అల్లరి చేస్తూ, గోల చేస్తాను
భరించాలి కాలాన్ని
కదలనివ్వకూడదు..
తొందరగా తెల్లారనివ్వకు ,
అసలే రాత్రి సినిమాలు చూసి
పడుకుంటాను..
కొంచెం జాగ్రత్తగా చూసుకో నన్ను ,
నా మీద ప్రేమ ఉందని ఆశిస్తూ
నీ మీద ప్రేమతో..
అన్నీ కాలమే నిర్ణయిస్తుంది అని
అంటారు
కొత్త కాలానికి రాసిన చిన్న
ప్రేమలేఖ..!!

స్వాగతం - 2025
రాధికా ప్రియ



## సామ్‌కి థాంక్స్ చెప్పిన కీర్తి...

'మహానటి' ఫేం కీర్తి సురేష్ తాజాగా బాలీవుడ్‌లో 'బేబీ జాన్' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. విజయ్ హీరోగా, సమంత హీరోయిన్‌గా అట్లీ దర్శకత్వంలో వచ్చిన తేరి సినిమాకు రీమేక్‌గా బేబీ జాన్ సినిమా రూపొందింది. హిందీలో హీరోగా వరుణ్ ధావన్ హీరోగా నటించగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించింది. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కీర్తి సురేష్ పాత్రకు మంచి మార్కులు దక్కాయి. ముఖ్యంగా మొదటి సారి కీర్తి సురేష్ అందాల ఆరబోత చేయడంతో సౌత్‌లోనూ ఈ సినిమా గురించి చర్చ జరిగింది. కీర్తి సురేష్ పెళ్లి తర్వాత వచ్చిన సినిమా కావడంతో ఆమె కెరీర్ గురించి అంతా ఆసక్తిగా చర్చించుకోవడం సోషల్ మీడియాలో కనిపించింది.బేబీ జాన్ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా పుష్ప 2 సినిమా కారణంగా బాక్సాఫీస్ వద్ద వసూళ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి అనేది కొందరి మాట. ఆ విషయం పక్కన పెడితే బేబీ జాన్ సినిమా పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌లోనూ కీర్తి సురేష్ బిజీ బిజీగా ఉంది. పలు హిందీ షోల్లో పాల్గొనడంతో పాటు, పలు ఇంటర్వ్యూలు ఇస్తూ సందడి చేస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటనతో బేబీ జాన్ సినిమాతో హిందీలో ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ తాజా ఇంటర్వ్యూలో స్టార్ హీరోయిన్ సమంతకు కృతజ్ఞతలు తెలియజేసింది. తనను హిందీ సినిమాకు పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు అంటూ సమంతపై కీర్తి సురేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తేరి సినిమా రీమేక్ ప్రస్థావన వచ్చిన సమయంలో హీరోయిన్‌గా తన పేరును సమంత సూచించిందని, అందుకే తనకు ఛాన్స్ వచ్చిందని కీర్తి సురేష్ చెప్పింది. తాను తెరి సినిమాలో సమంత నటనకు అభిమానిని, అలాంటి పాత్రను నేను చేయగలనా అనే అనుమానం వచ్చింది

## తల్లిదండ్రుల కారణంగా మద్యానికి బానిసైన నటి?



గ్లామర్ రంగంలో తారలపై ఒత్తిళ్లు అసాధారణమైనవి. కొన్నిసార్లు వ్యక్తిగత, కుటుంబ జీవితంలో ఆటుపోట్లు మద్యానికి బానిసలుగా మార్చిన సందర్భాలున్నాయి. తన తల్లిదండ్రుల కారణంగా ఆల్కహాల్ కి బానిసయ్యానని అంగీకరించిన నేటితరం కథానాయిక శ్రుతిహాసన్ గురించి నేటితరంలో ఎక్కువగా చర్చ సాగుతోంది.శ్రుతి హాసన్ పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదిగినా కానీ, వ్యక్తిగత జీవితంలో తీవ్రమైన ఆటుపోట్లను ఎదుర్కొంది. లైఫ్ జర్నీలో తీవ్రమైన ఒత్తిళ్లను చవి చూసింది. అమ్మా నాన్న కమల్ హాసన్- సారిక విడాకులు తీసుకున్నారు. దీంతో శ్రుతి హాసన్ తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఈ విషయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అంగీకరించింది. డిప్రెషన్ కారణంగా తాను మద్యానికి అలవాటు పడ్డానని వెల్లడించింది. తనకు కేవలం 18 వయసు ఉన్నప్పడే అమ్మా నాన్న విడిపోవడం బాధించిందని శ్రుతి పేర్కొంది.ఇది ఒక్కటే కాదు.. శ్రుతిహాసన్ జీవితంలో కొన్ని పెద్ద పరిణామాలు ఉన్నాయి. రెండుసార్లు తన జీవితంలో బ్రేకప్ అయింది. విదేశీ ప్రేమికుడు మైఖేల్ కోర్సలేని ప్రేమించిన శ్రుతిహాసన్ అతడిని పెళ్లాడేందుకు సిద్ధమైంది. తన తల్లిదండ్రులు కమల్ హాసన్- సారికలకు మైఖేల్ ని పరిచయం చేసింది. కొన్నాళ్ల పాటు ఈ జంట లివిన్ రిలేషన్ షిప్ కొనసాగింది. కానీ ఆ బంధం ఎక్కువ కాలం నిలబడలేదు. ఆ తర్వాత కొంత కాలం పాటు డిప్రెషన్ కొనసాగింది. కొన్నేళ్లకు కెరీర్ పరంగా నటిగా కంబ్యాక్ అయ్యాక.. డూడుల్ ఆర్టిస్ట్ శంతను హజారికాతో శ్రుతిహాసన్ ప్రేమాయణం పెద్దగా చర్చకు వచ్చింది. ఈ బంధం ఎక్కువ కాలం నిలబడలేదు. శంతనుతోను బ్రేకప్ అయి ప్రస్తుతం ఒంటరిగా ఉంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రిలేషన్ షిప్స్ ఎక్కువ కాలం కొనసాగడం చాలా కష్టతరమైనదని శ్రుతిహాసన్ అంగీకరించింది. పెళ్లిపై తనకు అంతగా నమ్మకం లేదని కూడా వ్యాఖ్యానించింది. తన తల్లిదండ్రుల విడాకుల ప్రహసనం తనను తీవ్రంగా ప్రభావితం చేసిందని వెల్లడించింది. ఇటీవల శ్రుతిహాసన్ తన నటనా కెరీర్ పై శ్రద్ధ పెడుతోంది. ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్ తో కూలీ చిత్రంలో నటిస్తోంది. విక్రమ్, ఖైదీలాంటి బ్లాక్ బస్టర్లను అందించిన లోకేష్ కనగరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇంతకుముందు లోకేష్ కనగరాజ్ తో కలిసి ఓ ఆల్బమ్ లోను శ్రుతిహాసన్ నటించిన సంగతి తెలిసిందే. ఆల్బమ్ కి మంచి క్రేజ్ వచ్చింది.





భారత స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రాకు ఆస్ట్రేలియా గడ్డపై అరుదైన గౌరవం దక్కింది. ప్రతి సంవత్సరం క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించే 'టీమ్ ఆఫ్ ది ఇయర్'జట్టుకు ఈఏడాది బుమ్రాను కెప్టెన్‌గా ఎంచుకుంది. 2024 అన్ని ఫార్మాట్లలో బుమ్రా 84 వికెట్లు పడగొట్టాడు. ఇక ఈ టీమ్‌లో ఇండియానుంచి యశస్వీ జైస్వాల్‌కు చోటు దక్కింది. క్రికెట్ ఆస్ట్రేలియా 2024 జట్టు..బుమ్రా(కెప్టెన్) (భారత్), జైస్వాల్ (భారత్) బెన్ డక్కెట్, జోరూట్ (ఇంగ్లాండ్), రచిన్ రవిచంద్ర (న్యూజిలాండ్) హారీ బ్రూక్ (ఇంగ్లాండ్) కమిందు మెండిస్ (శ్రీలంక) అలెక్స్ కేరీ (ఆస్ట్రేలియా) మాట్ హెన్రీ (న్యూజిలాండ్) హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా), కేశవ్ మహరాజ్ (దక్షిణాఫ్రికా)2024 సీజన్ లో మొత్తం బుమ్రా 84 వికెట్లు పడగొట్టాడు. టీమ్ ఇండియాకు 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ అందించడంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. 2024 టీ20 ప్రపంచకప్‌లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టాడు. ఇప్పుడు బోర్డర్ గావాస్కర్ ట్రోఫీలోనూ తొలి మ్యాచ్ కెప్టెన్ గా భారత్ కు భారీ విజయాన్ని అందించాడు. 4 టెస్టుల్లో 30 వికెట్లు తీశాడు. బుమ్రా తర్వాత శ్రీలంక ఆటగాడు హసరంగ 64 వికెట్లతో 2024లో రెండో స్థానంలో నిలిచాడు.ఇక యంగ్ బ్యాటర్ యసశ్వీ జైస్వాల్ 2024 సీజన్‌లో భీకర ఫామ్ లో ఉన్నాడు. 15 మ్యాచ్‌ల్లో 1478 పరుగులు చేశాడు. ఒక డబుల్ సెంచరీ (214), మూడు సెంచరీలు, 9 హాఫ్ సెంరీలతో టాప్ స్కోరర్ గా రెండో స్థానంలో కొనసాగుతున్నారు. మొదటి స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ ఉన్నాడు.

## బుమ్రాకు అరుదైన గౌరవం.. టెస్టు టీమ్ ఆఫ్‌ది ఇయర్ కెప్టెన్!



## అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ..

యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరో తుఫాను ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 13 ఏళ్ల క్రికెట్ టాలెంట్ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బరోడాపై 42 బంతుల్లో 71 పరుగుల చేసి ఔరా అనిపించాడు. ఈ మ్యాచ్‌లో 277 పరుగులు చేసిన బీహార్ 36 పరుగుల తేడాతో గెలిచింది.దూకుడైన బ్యాటింగ్..బీహార్ జట్టుకు ఆడుతున్న వైభవ్.. తన దూకుడైన బ్యాటింగ్ నైపుణ్యాలను ప్రదర్శించాడు. జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. 8 ఫోర్లు, 4 సిక్సర్లతో బరోడాపై విరుచుకుపడ్డాడు. ఆకర్షణీయమైన షాట్లు ఆడిన వైభవ్.. మరోసారి తన ప్రతిభను చూపించాడు. ఇదిలా ఉంటే.. 13 సంవత్సరాల 269 రోజుల వయస్సులో లిస్ట్-ఎ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అతి పిన్న భారతీయ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అతి చిన్నవాడు..ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లకు సూర్యవంశీని కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ అతని ప్రతిభను కొనియాడాడు. అతని నైపుణ్యాలపై జట్టుకు పూర్తి విశ్వాసం ఉందని, జట్టు విజయాల్లో అతను ముఖ్యమైన పాత్ర పోషిస్తాడని చెప్పాడు. ఇక సూర్యవంశీ సాధించిన ఈ ఘనత క్రికెట్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించింది. ఇక్కడ ఇంత చిన్న వయస్సులో ఈ స్థాయి విజయం చాలా అరుదు. అతని కఠోర శ్రమ, అంకితభావం, క్రీడలపై ఉన్న మక్కువ అతన్ని ఈ స్థితికి చేర్చాయి. రానున్న కాలంలో అతని నుంచి మరింత మెరుగైన ప్రదర్శనను ఆశిస్తున్నాను. భారత క్రికెట్‌కు కాబోయే స్టార్‌గా ఎదిగేందుకు కృషి చేస్తున్నాడు. ఐపిఎల్‌లో అతని ఎంపిక యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచింది. సరైన మార్గదర్శకత్వం, కృషితో ఏ వయస్సులోనైనా పెద్ద కలలను సాకారం చేసుకోవచ్చని నిరూపిస్తుంది.


Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in